ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 ★★★ Telephone : 1343

చందారేట్లు

	మామూలు పోస్టులో	రిజిస్టరు పోస్టులో
	రు. కా.	రు. కా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆఫ్‌టోన్ లైన్ బ్లాకులు
సకాలంలో చేసిఇవ్వగలము
ప్రకటనకు క్రింది చిరునామాకు వ్రాయండి :
ఆంధ్రజ్యోతి
పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 2 :: సంచిక 272 | విజయవాడ, ఏప్రిల్ 7, 1962 శనివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నిక కార్యక్రమం నిర్ణయం

ఏప్రిల్ 16 వ తేదీలోగా నామినేషన్‌లు దాఖలు చేయవలెనని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన

అవసరమైతే మే నెల ఏడవ తేదీన పోలింగ్ ఏర్పాటు

మే 13 వ తేదీన నూతన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల పదవీ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల ఎన్నిక తేదీలను నిర్ణయిస్తూ నేడు నోటిఫికేషన్ జారీ చేశారు.

ఈ కార్యక్రమం ప్రకారం నామినేషన్‌లు దాఖలు చేయడానికి తుది తేదీ 1962 ఏప్రిల్ 16. నామినేషన్‌ల పరిశీలన ఏప్రిల్ 18. నామినేషన్‌ల ఉపసంహరణ తుది గడువు ఏప్రిల్ 21. అవసరమైతే 1962 మే 7 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతుల పదవీకాలం మే 12 వ తేదీతో పూర్తి అవుతుంది. ఈ పదవులకు ఎన్నికైన కొత్త వ్యక్తులు మే 13 వ తేదీన తమ తమ పదవీ స్వీకారం చేయవలసి వుంటుంది.

రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా లోకసభ కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. కౌల్‌ను, ఉపరాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ ఆఫీసరుగా రాజ్యసభ కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. ముఖర్జీని ఎలెక్షన్ కమిషన్ నియమించింది.

అభ్యర్థిగాని, ఆయన ప్రతిపాదకుడుగాని, బలపరచే వ్యక్తిగాని నెలవులు మినహాగా ఏప్రిల్ 16 వ తేదికి ముందు, లేదా ఆ తేదీన ఉదయం 11 గంటలనుంచి సాయంకాలం 3 గంటల లోపల రిటర్నింగ్ ఆఫీసర్‌కు నామినేషన్ పత్రాలను అందజేయాలి.

న్యూఢిల్లీ - మాస్కో విమాన మార్గం

జెట్ సర్వీస్ ప్రారంభం

బొంబాయి, ఏప్రిల్ 6—నేటి ఉదయం ఇక్కడ శాంతాక్రజ్ విమానాశ్రయం నుంచి ఎయిర్ ఇండియా జెట్ విమానం "ధవళగిరి" బయలుదేరి న్యూఢిల్లీమీదుగా మాస్కో వెళ్ళడంతో బొంబాయి-మాస్కో మార్గంలో జెట్ విమానం సర్వీసుకు ప్రారంభోత్సవం జరిగింది.

ఈ మార్గంలో జెట్ విమానం సర్వీసు వారానికొకసారి నడుస్తుంది.

బొంబాయినుంచి శుక్రవారాలలో ఈ విమానాలు బయలుదేరుతాయి. మాస్కోనుంచి అవి శనివారాలలో ఇక్కడికి చేరుకుంటాయి. ఈ మార్గంలో ఇదివరకు సూపర్ కాన్‌స్టెలేషన్ విమానాలు వుండేవి. వాటికి బదులుగా ఇప్పుడు జెట్ విమానాలు నడుపుతున్నారు. ఈ జెట్ విమానాలు ఢిల్లీ-మాస్కోలమధ్య సుమారు ఏడు గంటలలో ఎక్కడా ఆగకుండా 3,268 స్టాట్యూట్ మైళ్ళు ప్రయాణంచేస్తాయి.

అంగోలా రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వం అవతరణ

జాతీయ నాయకుని ప్రకటన

లియొపాల్డ్‌విల్, ఏప్రిల్ 6— అంగోలా రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వం అవతరించినట్టు అంగోలా జాతీయోద్యమ నాయకుడు శ్రీ హోల్డెన్ రాబర్టో ఇక్కడ ప్రకటించారు.

అంగోలా పీపుల్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ రాబర్టో విలేకరులతో మాటాడుతూ, తమ ప్రభుత్వం లియొపాల్డ్‌విల్‌లో వుంటుందని చెప్పారు.

తాత్కాలిక ప్రభుత్వానికి శ్రీ రాబర్టో ప్రధానిగా వుంటారు

లోకంతీరు

"వీరికి ముతాతత్వం అన్న మాటకు అర్థం తెలియదు పక్షపాతమన్న మాటకు అర్థం తెలియదు. ఆ మాట కొస్తే ఏ మాటకీ అర్థంతెలీదు అందుచే అన్ని విధాలా ఈయనే మనకు పెద్దగా ఉండాలి."

విజయవాడ స్త్రీల కళాశాల

ఏప్రిల్ 9 వ తేదీన ముఖ్యమంత్రిచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 6 — విజయవాడ స్త్రీల కళాశాల భవనానికి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఏప్రిల్ 9 వ తేదీ ఉదయం 9 గంటలకు శంకుస్థాపన చేస్తారు. సభకు ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ అధ్యక్షత వహిస్తారు. మంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు కూడా సభలో పాల్గొంటారు.

"కేరళలో మిశ్రమ మంత్రి వర్గం కొనసాగుతుంది"

ముఖ్యమంత్రి థాను పిళ్లై ప్రకటన

పాట్నా, ఏప్రిల్ 6— కేరళలో ప్రజాస్వామ్య శక్తులను సంఘటిత పరచడానికి అక్కడి కాంగ్రెసు, పి ఎస్. పి మిశ్రమ మంత్రివర్గం కొనసాగుతుందని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం సమావేశంలో కేరళ ముఖ్యమంత్రి శ్రీ పట్టం థాను పిళ్ళై చెప్పినట్టు తెలియవచ్చింది.

కేరళలో మిశ్రమ మంత్రివర్గానికి దారి తీసిన పరిస్థితులు ఇంకా వున్నవని, మిశ్రమ మంత్రివర్గం విచ్ఛిన్నమైతే పరిస్థితులు క్షీణించగలవనికూడా ఆయన చెప్పారట. కేరళ ప్రజలుకూడా మిశ్రమ మంత్రివర్గం కొనసాగవలెనని వాంఛిస్తున్నారని ఆయన చెప్పారట.

వాతావరణం

మద్రాసు, ఏప్రిల్ 6— రాబోయే 24 గంటలలో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా జిల్లాలలోను, తెలంగాణ ప్రాంతంలోనూ ఒక మోస్తరు జల్లులు పడవచ్చు.

"యుద్ధ ప్రచారాన్ని అక్రమంగా ప్రకటించాలి"

ఇందువల్ల, అంతర్జాతీయ విశ్వాసం పెరుగుతుందని శ్రీ జోరిన్ సూచన

ఇది ఆచరణ సాధ్యం కాదని నిరాయుధీకరణ సభలో అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ ప్రకటన

జెనీవా, ఏప్రిల్ 6—

యుద్ధ ప్రచారం చట్ట విరుద్ధమైనట్టిదిగా ప్రపంచ దేశాలన్ని ప్రకటించాలని సోవియెట్ యూనియన్ నిన్న సూచించింది

రష్యా ప్రతినిధి జోరిన్ నిన్న పదిహేడు రాజ్యాల నిరాయుధీకరణ సభలో ప్రసంగిస్తూ అలా వివిధ దేశాలు యుద్ధ ప్రచారాన్ని చట్ట విరుద్ధమైనట్టిదిగా ప్రకటించడంవల్ల అంతర్జాతీయ విశ్వాసం పెంపొందగలదని స్పష్టం చేశారు.

ఈ సభలో పాల్గొంటున్న రాజ్యాలన్నీ యుద్ధ ప్రచారాన్ని నిషేధించాలని, ప్రపంచంలోని ఇతర దేశాలన్ని దీన్ని అనుసరించాలని కోరాలని ఆయన పేర్కొన్నారు.

ఇందుకు అమెరికా ప్రతినిధి ఆర్థర్ డీన్ జవాబు చెబుతూ, వాక్, పత్రికాస్వాతంత్ర్యాలపై శాసనాలద్వారా అమెరికా నిర్బంధాలు విధించలేదని అన్నారు

రష్యా చేసిన ఈ ప్రతిపాదనపై దానికి, పాశ్చాత్య రాజ్యాలకు మధ్య వాగ్యుద్ధం జరిగింది.

బ్రిటిష్ విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ జోసెఫ్ గాడ్బర్ మాట్లాడుతూ సోవియెట్ ప్రతినిధి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.

ఇది పూర్తిగా పొరపాటని, వ్యక్తిగత ప్రస్తావనలు లేకుండా చూడాలని తాను చాలా శ్రద్ధ వహించానని అన్నారు.

అభిప్రాయ ప్రకటన స్వాతంత్ర్యంపట్ల బ్రిటన్‌కు అంత ఎక్కువ మక్కువ వుంటే, దాన్ని ఈ సభలో బ్రిటన్ ఎందుకు ప్రతిపాదిస్తున్నదని జోరిన్ ప్రశ్నించారట

బ్రిటిష్ ప్రతినిధి గాడ్బర్ ప్రసంగిస్తూ ఇతరుల ప్రోత్సాహం వల్ల విధ్వంసక కార్యకలాపాలు సాగించడం కూడా యుద్ధం వలెనే ప్రమాదకరమని చెప్పారు. వార్తలను త్రొక్కిపట్టడం, సమాచారం స్వేచ్ఛగా ప్రసారం చేయకుండా నిరోధించడం కూడా ప్రపంచశాంతికి ప్రమాదకరమని ఆయన అన్నారు.

ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్థర్‌లాల్ మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న చర్చ ప్రచారంగా పరిణమించకుండా చూడాలన్నారు.

అమెరికా ప్రతినిధి ఆర్థర్ డీన్ ప్రసంగిస్తూ రష్యా ప్రతిపాదించిన ముసాయిదా ప్రకటన చాలా సంకుచితంగా వున్నదని చెప్పారు

కేవలం ఒక ప్రకటనవల్ల ప్రస్తుతం ప్రపంచాన్ని పీడిస్తున్న చెడుగులు తొలగిపోవని ఆయన పేర్కొన్నారు.

కెనడా ప్రతినిధి జనరల్ బరన్స్ మాట్లాడుతూ వాస్తవమైన శాంతియుత సహజీవనం వర్ధిల్లాలంటే, మరింతగా అంతర్జాతీయ సుస్థిరత్వం ఏర్పడాలని అన్నారు.

వివిధ రాజ్యాలమధ్య మరింత మర్యాద మన్నలు అవసరమని ఆయన చెప్పారట.

రోదసిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించడంవంటి ఇతర సమస్యలపై ఈ సభ దృష్టిని కేంద్రీకరించాలన్నారు.

నిరాయుధీకరణకు సంబంధించిన ఇతర సమస్యలకంటె యుద్ధప్రచారం సమస్య చాలాస్వల్పమైనదని ఆయన చెప్పారు.

యుద్ధ ప్రచారంపై చర్చ సోమవారం నాడు కూడా జరుగుతుంది.

నిరాయుధీకరణసభకు సంబంధించిన అణ్వస్త్ర ఉపసంఘం నిన్న కూడా సమావేశమై అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించాలని ప్రయత్నించింది.

ఈ ఉపసంఘంలో బ్రిటన్, అమెరికా, రష్యాలు వున్నవి.

రేడియో ప్రసంగంలో జోరిన్ హెచ్చరిక

నిన్న రష్యాప్రతినిధి జోరిన్ రేడియోలో ప్రసంగిస్తూ నిరాయుధీకరణ సభ చాలా తీవ్రమైన చిక్కులలో కొనసాగుతున్నదని చెప్పారు.

నిరాయుధీకరణ సమస్యపై ఒప్పందం సాధించడం తనే ప్రధానాశయాన్ని పాశ్చాత్య రాజ్యాలు విడనాడి ఇతర విషయాలపై

(మిగతా 2 వ పేజీలో)

"అణ్వస్త్రాలను ఇతర దేశాలకు పంపకండి"

అగ్రరాజ్యాలకు ఇండియా విజ్ఞప్తి

న్యూయార్క్, ఏప్రిల్ 6—

అణ్వస్త్రాలు అవి తయారవుతున్న దేశాలనుంచి ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా నిరోధించాలని ఇండియా ఐక్యరాజ్య సమితికి విజ్ఞప్తి చేసింది.

సమితి నిరాయుధీకరణ సంఘం ప్రచురించిన ఒక నివేదికలో ఈ విషయం వెల్లడైనది.

తాను అణ్వస్త్రాలు తయారు చేయబోనని, వాటిని ఎవరిచ్చినా స్వీకరించబోనని ఇండియా స్పష్టం చేసింది. అణ్వస్త్రాలు లేని రాజ్యాలు తాము అణ్వస్త్రాల ఉత్పత్తి పోటీలో పాల్గొనబోమని ప్రతిన బూనాలని ఇండియా విజ్ఞప్తి చేసింది.

సమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝా ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌కు ఒక జాబు వ్రాస్తూ అణ్వస్త్రాల రద్దుకు అన్ని రాజ్యాలు సిద్ధపడాలని స్పష్టం చేశారు.

సమితి తీర్మానాలకు అనుగుణంగా ఏ రాజ్యంతోనైనా ఈ విషయమై ఒప్పందం చేసుకొనడానికి తాను సిద్ధంగా వున్నానని ఇండియా పేర్కొన్నది.

అణ్వస్త్రాలు ఉత్పత్తి చేసే దేశాలు వాటిని ఇతర దేశాలకు పంపరాదని జనరల్‌అసెంబ్లీ తీర్మానాన్ని వివరిస్తూ సమితి కార్యదర్శి థాంట్ వ్రాసిన లేఖకు ఇది ఇండియా సమాధానం.

పశ్చిమ ఇరియన్‌పై తిరిగి చర్చలు

జకర్తా, ఏప్రిల్ 6—

ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాండ్రియో నేడు విలేకరులతో మాటాడుతూ, పశ్చిమ ఇరియన్‌పై ఇండొనీసియా, డచ్ ప్రతినిధుల మధ్య రహస్య ఇష్టాగోష్ఠి చర్చలు తిరిగి ప్రారంభం కాగల అవకాశాలు పెడుగుతున్నవని తెలిపారు.

అణ్వస్త్ర పరీక్షలను వాయిదా వేయండి

అగ్రరాజ్యాధినేతలకు మహిళల విజ్ఞప్తి

జెనీవా, ఏప్రిల్ 6—పది దేశాలకు చెందిన నూరు మందికి పైగా తల్లులు, అవ్వలు నిన్న కెనడీ, ఖ్రుశ్చేవ్‌లకు ఒక టెలిగ్రామ్ సందేశం వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రధాని నెహ్రూ ఆరోగ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—ప్రధాని నెహ్రూ లోగడకంటె నిన్న ఉదయం చాలా కులాసాగా వున్నారు. ఆయన తన గృహంలో అధికారుల కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ప్రధాని నెహ్రూతో 20 నిముషాలు గడిపారు.

శ్రీ ఎం. సి. చాగ్లా

లండన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— వాషింగ్టన్‌లో మాజీ భారత రాయబారి శ్రీ ఎం. సి. చాగ్లా బ్రిటన్‌లో ఇండియా హైకమిషనర్‌గా నియమితులైనట్టు నే డిక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

ఆయన వచ్చే మే నెలలో తన కొత్త పదవిని స్వీకరిస్తారని భావిస్తున్నారు.

శ్రీ జగజీవన్‌రామ్ 55 వ జన్మదినోత్సవం

ఢిల్లీ పౌరులచే సన్మానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌కు నిన్నటినుంచి 55 వ సంవత్సరం ప్రవేశించింది.

శ్రీ జగజీవన్‌రామ్ 55 వ జన్మదినోత్సవ సందర్భంలో ఢిల్లీ నగర పౌరులు నిన్న ఆయనకు ఘనమైన సన్మానం జరిపారు.

ఈ సన్మాన సభకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అధ్యక్షత వహించారు. సభకు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, పలువురు పురప్రముఖులు వచ్చారు.

శ్రీయుతులు కృష్ణమీనన్, శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రభృతులు శ్రీ జగజీవన్‌రామ్ ప్రజాసేవను కొనియాడుతూ ప్రసంగించారు.

ఢిల్లీపౌరులు చేసిన ఘనమైన సన్మానానికి శ్రీ జగజీవన్‌రామ్ తన కృతజ్ఞతను తెలియజేశారు.

భారత దళిత సేవక్ సంఘం అధ్యక్షులు శ్రీ ఏ ఎన్. రాజభోజ్ శ్రీ జగజీవన్‌రామ్ గౌరవార్థం నిన్న రాత్రి విందు చేశారు. ఈ విందుకు హాజరయిన ప్రముఖులలో మహారాష్ట్ర హోంశాఖ ఉపమంత్రి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ప్రభృతులు వున్నారు.

కోయంబత్తూరులో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కోర్టుహౌస్‌కు ఏప్రిల్ 6 వ తేదీన మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కె కామరాజ్ ప్రారంభోత్సవం చేశారు.

వర్జీనియా పొగాకుపై అమ్మకం పన్ను వసూలు

ఆంధ్రప్రదేశ్ చట్టం రాజ్యాంగానికి అనుగుణమేనని సుప్రీంకోర్టు నిర్ణయం

ఈస్ట్ ఇండియా టొబాకో కంపెనీ అప్పీల్ తోసివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—

వర్జీనియా పొగాకు అమ్మకంపై పన్ను విధించడానికి సంబంధించి నంతవరకు ఆంధ్రప్రదేశ్ అమ్మకం పన్ను చట్టం (ఆంధ్ర చట్టం XIV- 1955) రాజ్యాంగానికి అనుగుణంగానే వున్నదని సుప్రీం కోర్టు నేడు తీర్పు చెప్పింది.

ఈ చట్టం చెల్లనేరదని పేర్కొంటూ ఈస్ట్ ఇండియా టొబాకో కంపెనీ పెట్టుకొన్న అప్పీలును కోర్టు తోసివేసింది.

ఈ కేసు వివరాలు ఇవి :

అప్పీలెంట్‌లు పొగాకు ఎగుమతి వ్యాపారం చేస్తున్నారు. వారు ముందుగా విదేశాలలోని తమ ఖాతాదార్లతో ఒప్పందాలను చదుర్చుకొని వాటిప్రకారం కాపంసిన సరకును స్థానికంగా కొనుగోలు చేస్తారు.

"ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం వారి వ్యాపార ప్రాంతం మద్రాసులో బాగుగా వుండేవి, మద్రాసు అమ్మకంపన్ను చట్టం ప్రకారం అమ్మకం పన్నునుంచిదుడి పొగాకును మినహాయిస్తూ మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

"ఆంధ్రరాష్ట్రం ఏర్పడినతర్వాత మద్రాసు అమ్మకం పన్ను చట్టాన్ని సవరించారు. ఈ సవరణ ప్రకారం పన్ను మినహాయింపు నాటు పొగాకుకు మాత్రమే పరిమితం చేయబడింది. కాని వర్జీనియా పొగాకుకు సంబంధించినంతవరకు పన్ను చెల్లించి తీరాలి."

షోంబేను అరెస్టు చేయడానికి అవాలా యత్నాలు

కటాంగా మంత్రి ఆరోపణ

ఎలిజబెత్‌విల్, ఏప్రిల్ 5—ప్రెసిడెంట్ షోంబేను అరెస్టు చేయడానికి లియొపాల్డ్‌విల్ అధికారులు పన్నుతున్నారని కటాంగా విదేశాంగ మంత్రి శ్రీ కిందా నేడు ఆరోపించారు.

శ్రీ కిందా పత్రికా విలేకరులకు కాంగో కేంద్ర అంతరంగిక శాఖామంత్రి శ్రీ కామిటాటూ కాంగో ప్రధాని అవాలాకు మార్చి 26, 27 తేదీలలో వ్రాసిన రెండు లేఖల ఫొటో నకళ్ళను చూపించారు.

కటాంగా విచ్ఛిత్తికి స్వస్తిచెప్పే నిమిత్తం శ్రీ షోంబేను ప్రెసిడెంట్ రిపబ్లిక్‌లోనే ఉండి, కటాంగా సైనిక ప్రధానాధికారి జనరల్ మాతేసు బర్తరఫ్ చేయాలని శ్రీ కామిటాటూ సూచించారని ఆయన తెలియజేశారు.

ప్రెసిడెంట్ షోంబే ప్రస్తుతం లియొపాల్డ్‌విల్‌లో ప్రధాని అవాలాతో చర్చలు జరుపుతున్నారు.

ఆయన లియొపాల్డ్‌విల్‌లో వున్నప్పుడు ఎలిజబెత్‌విల్‌కు తిరిగి వెళ్ళినప్పుడు భద్రతకు తగు ఏర్పాట్లు చేస్తామని సమితి అధికారులు హామీ నిచ్చారు.

కేంద్ర ఉపముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ ఏప్రిల్ ఆరవ తేదీన అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, వ్యవసాయ ఆదాయం పన్ను ట్రిబ్యునల్స్ ముందు ఒక ఏడాదికి పైగా 211 అప్పీలు కేసులు పెండింగ్‌లో వున్నాయన్నారు.

ప్రతి రాష్ట్రానికి ఒక ప్లానింగ్ బోర్డు

ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పాటు చేయాలని ప్లానింగ్ కమిషన్ రాష్ట్రాలకు సూచించిందట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—

రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్లానింగ్ బోర్డులను స్థాపించుకొనవలెనని ప్లానింగ్ కమిషన్ సూచించినట్టు ఇక్కడ తెలియవచ్చింది.

ప్లానింగ్ కమిషన్ ఏర్పాటు చేయబడిన తెలియవచ్చింది. ఈ ప్లానింగ్ బోర్డులు రాష్ట్ర పద్దతులలోనే ఈ బోర్డులనుకూడా స్థాపించ ప్రభుత్వంలోని వివిధ శాఖలకు క్రమబద్ధపరచని, అవి రాష్ట్రప్రభుత్వాలు ప్రధానమైన మార్గంలో సహాయకారిగా వుండగల విధానాలను రూపొందించడంలోను, వాటి పని ప్లానిగ్ కమిషన్ ఉద్దేశించిందని తెలియవచ్చింది.

ఈ బోర్డులకు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అధ్యక్షులుగా వుండవలెనని, ఆర్థిక మంత్రులను సభ్యులుగా తీసుకొనవలెనని, ప్లానింగ్‌లో గణనీయమైన విజ్ఞానం వున్నవారిని ఇద్దరు లేక ముగ్గురిని పూర్తికాల సభ్యులుగా నియమించ వలెనని కూడా ప్లానింగ్ కమిషన్ సూచించింది.

రాష్ట్రాలలో వున్న గణాంకశాఖ ప్లానింగ్ బోర్డులకు సన్నిహితంగా పనిచేయవలెనని కూడా ప్లానింగ్ కమిషన్ సూచించింది.

ఈ ప్లానింగ్ బోర్డులు రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రత్యేక శాఖలకంటె సమగ్రంగా ప్రణాళిక సమస్యలను పరిష్కరించ గలవని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయ పడినట్టు తెలియవచ్చింది.

రాష్ట్రంలోని అభివృద్ధి పథకాలకు ఈ ప్లానింగ్ బర్యలు మరింత సహాయకారి కాగలవని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయ పడినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రంలోని ప్రణాళికా పథకాలకు కేంద్రం సహాయం చేసే విషయమై ఈ బోర్డులు సహాయం అందజేయగలవని ప్లానింగ్ కమిషన్ అభిప్రాయ పడింది.

రాష్ట్రాలలో సుదీర్ఘమైన ప్రణాళికలు రూపొందించడంలో ఈ బోర్డులు ప్లానింగ్ కమిషన్‌కు, రాష్ట్రాలకు మధ్య సన్నిహిత సహకారాన్ని తీసుకొని రాగలవని కూడా ప్లానింగ్ కమిషన్ అభిప్రాయపడిందని అనుకొంటున్నారు.

"ఇద్దరు మిత్రులు"

హైదరాబాద్ దీపక్ మహల్‌నందు జరిగిన శతదినోత్సవములో పాల్గొని సహకరించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, ప్రేక్షక మహాశయులకు, ఎగ్జిబిటర్లకు మా కృతజ్ఞతా అభివందనములు

ఇట్లు,

అన్నపూర్ణా పిక్చర్సు,
నవయుగ ఫిలింస్.

1962 ఏప్రిల్ 7 శనివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
చైత్ర శుద్ధ తదియ
తదియ : సా॥ 3-52
భరణి : సా॥ 10-38
వర్జ్యం: రా॥ 9-54 నుంచి 11-24 వరకు

1962 ఏప్రిల్ 8 ఆదివారం
శ్రీ శుభకృతునామ సంవత్సర
చైత్ర శుద్ధ చవితి
చవితి : సా॥ 1-15
కృత్తిక : సా॥ 9-11
వర్జ్యం: రా॥ 12-38 నుంచి 2-11 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

మాతృ హృదయావేదన

శాంతికోసం లోకం వాపోతున్నది. క్షణక్షణం గుండెలు నమిలివేస్తున్న భయభ్రాంతితో ప్రజలు కకవికలై పోతున్నారు.

ఇంత విజ్ఞానం, ఇంత సంస్కృతి, ఇంత నాగరకత, ఇంత సాహిత్యం, ఇన్నికళలు- ఇంతకాలం నీరువోసి, నారుకోసి కంటిలో పెట్టుకొని కాపాడుకుంటున్న ఈ మానవ హృదయ మధురిమ, సర్వం ఈ అణ్వస్త్ర ప్రయోగంతో తుడిచి పెట్టుకొని పోవలసిందేనా?

ఈ ప్రశ్నతో మనిషి కలవరపడి పోతున్నాడు. ఏమైనా సరే, ఈ విరుచుకొని పడనున్న జగత్ ప్రళయాన్ని తన చేతనైనంతలో ఆపివేయవలెననుకుంటున్నాడు.

లోకం లోకం ఇందుకే ఆక్రోశిస్తున్నది. అగ్రరాజ్యాధినేతలను అభ్యర్థిస్తున్నది. అణ్వస్త్ర పాటవ పరీక్షల నాపించవలెనని సర్వధా ప్రయత్నిస్తున్నది.

ఈ ప్రపంచ ప్రజాభిప్రాయానికి సంకేతమే నిన్నటి మాతృమూర్తుల పరిదేవనం. పదిదేశాలకు చెందిన వందమంది అమ్మలు, మామ్మలు బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌కు, సోవియెట్ ప్రధాని కృశ్చెవ్‌కు, అమెరికన్ ప్రెసిడెంట్ కెనెడీకి విజ్ఞప్తులు పంపుకున్నారు.

వాతావరణంలో అణ్వస్త్ర పాటవ పరీక్షలను తక్షణం ఆపివేయించవలసిందిగా వారు తంతి వార్తల నంపుకున్నారు.

పదిదేశాలు, వందమంది మాతృమూర్తులు — ఇంతేనా అనుకొనరాదు.

ఈ ఆక్రోశం ఆ వందమంది హృదయాలలో ఆవిర్భవించినదే కాదు, దేశదేశాల మాతృమూర్తుల హృదయ పరిదేవనాని కది ప్రతీక.

తన సంతానం వీనితో ఏమైపోనున్నదో అని ప్రతి తల్లి నేడు పరితపించి పోతున్నది. వైజ్ఞానికు లెల్లరు అణుధూళి పరివ్యాప్తితో జనం అంగవికలురై పోగలరని విస్పష్టంగా వెల్లడిస్తున్నారు.

ఇప్పటివారే గాక ఆ మృత్యుధూళి వాతావరణంలో కలిసిపోవడంతో రానున్న తరాల వారు గూడా అంగ వైకల్యం పాలయ్యే అవకాశ మున్నదట.

మరి ఇలాంటి ప్రమాదం పైన పడుతుండగా ఏమాతృమూర్తి ఆదమరచి నిద్రపోగలదు? ఏ తల్లి తనకు పట్టనట్టు మిన్నకుండగలదు?

ఇదేదో రాజకీయ వ్యవహారాలకు పరిమితమైన విషయం కాదు; ఇదేదో ఏ అగ్రరాజ్యాధినేతలకో చెందిన అంశం మాత్రమే కాదు.

ఏ పొరపాటు వలన, ఏమి జరిగినా అది తన సంతాన సర్వస్వాన్ని విష దిగ్ధంచేసి వేయగలదు. అందుకనే అతల్లి- ఆవిధ శ్వేతజాతికి చెందినా, ఏ దేశానికి, ఏ ఖండానికి చెందినా-ఈ మహా ప్రళయం రాకూడదని ఆశిస్తున్నది! అభిలషిస్తున్నది; రాకుండా చేయమని అభ్యర్థిస్తున్నది.

నేటి ప్రపంచ ప్రజాభిప్రాయం, స్త్రీ, పురుష విభేదం లేకుండా నేటి జనమనోభీష్టం ఈ మాతృమూర్తుల అభ్యర్థనలో అంతర్గర్భితమై వున్నది.

ఆ అభ్యర్థనను త్రోసిపుచ్చడం అమానుషం. అగ్రరాజ్యాధినేతలీ అంశాన్ని సుదీర్ఘంగా ఆలోచించవలసి వున్నది.

జెనీవాలో నడుస్తున్న చర్చలు, సంప్రతింపులు ఒక కొలికికి రాలేదు కొన్నిట ప్రతిష్టంభనం, కొన్నిట ప్రత్నామ్నాయ ప్రతిపాదనలు, కొన్నిట విభిన్నాభిప్రాయాలు, కొన్నిట సుదీర్ఘ సంభాషణలు- ఇలా ఎందునా ఒక నిర్ణయమేదీ తేలడంలేదు. సోవియెట్ ప్రతినిధి కొన్నిట ప్రతిష్టంభన మేర్పడిందన్నారు. ఏవో ముఖ్యాంశాల మీద ముఖ్యమైన చర్చలు జరుగుతున్నవన్నది మరొక వార్త.

ఏమైనా వీరీ మాతృమూర్తుల ఆక్రోశాన్ని-అనంత ప్రజాకోటి మనోభీష్టానికి ప్రతీకగా వున్న ఈ వాంఛితాన్ని మరచిపోరని, మరచిపోకూడదని మేమాశిస్తున్నాము.

త్వరలో జెనీవా సభ ఏదో ఒక నిశ్చిత స్థితికి పునాది వేయగలదని విశ్వసిస్తున్నాము.

"శ్రీ నెహ్రూతో చర్చలకై ఎదురుచూస్తున్నాను"

శ్రీ సంజీవయ్య ప్రకటన

న్యూఢిల్లీ, ఎప్రిల్ 4— తాను శ్రీ సంజీవ రెడ్డి మంత్రివర్గంలో ఎందుకు చేరలేదో వివరించేటందుకు రేపు ప్రధాన మంత్రిని కలుసుకొనడానికి ఎదురుచూస్తున్నానని ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నే డిక్కడ తెలియజేశారు.

శ్రీయుతులు లాల్ బహదూర్ శాస్త్రి, మురార్జీ దేశాయ్, జగ్జీవన్‌రామ్ దేబర్‌లను ఆయన ఇదివరకే కలుసుకొని చర్చలు జరిపారు.

తనను, తన సహచరులలో మరి కొందరిని మంత్రివర్గంలో చేర్చుకొనడంపై లోగడ చేసుకొన్న నిర్ణయాలను శ్రీ సంజీవరెడ్డి ఉల్లంఘించారని శ్రీ సంజీవయ్య చెప్పినట్టు తెలుస్తున్నది.

హైకమాండ్ ఉద్దేశానుసారమే తాను పార్టీనాయకత్వానికి పోటీ చేయలేదని, ఇప్పుడు తప్ప ఎవరినో నిర్ణయించవలసిన బాధ్యత మీదేనని ఆయన హైకమాండ్ సభ్యులకు చెప్పినట్టు కూడా తెలుస్తున్నది.

వార్తా పత్రికలకు న్యూస్ ప్రింట్ కోటా హెచ్చింపు

ప్రభుత్వం త్వరలో నిర్ణయిస్తుందట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6— వార్తా పత్రికల సర్క్యులేషన్ పెరిగినందువల్ల న్యూస్ ప్రింట్ కోటాల విధానాన్ని భారతప్రభుత్వం త్వరలో సవరిస్తుంది.

న్యూస్ ప్రింట్‌కు సంబంధించిన విషయాలను గురించి ఈస్టర్న్ న్యూస్ పేపర్ సొసైటీ, భారతీయ భాషల వార్తా పత్రికల సంఘం ప్రతినిధులు, కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. రంగనాథన్‌తో చర్చలు జరిపినట్టు తెలియవచ్చింది.

ఈ సమావేశానికి ప్రభుత్వం తరపున ఎగుమతుల దిగుమతుల ప్రధానోద్యోగి శ్రీ కె. టి. కర్వాలా. వార్తా పత్రికల రిజిస్ట్రార్ శ్రీ ఎం. ఎల్. భరద్వాజ ప్రభృతులు హాజరయ్యారు.

వార్తాపత్రికల సంఘాల తరపున శ్రీయుతులు ఎ. బి. నాయర్, జె. సి. జైన్, డి. ఎన్. జి. సాహి, కె. రెడ్డి. నరేంద్ర, డాక్టర్ ఎన్. బి. పరులేకర్ ప్రభృతులు హాజరయ్యారు.

కాంగ్రెస్ మంత్రివర్గాలు

వివిధ రాష్ట్రాలలో తరుచుగా జరుగుతున్న పడవ ప్రమాదాలకు ముఖ్యకారణం ఓవర్ లోడింగ్ అని పడవ ప్రమాదాల విచారణ సంఘం నివేదిక తెలియజేసింది—వార్త

విశేషంగా జనుము ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5—ఇండియాలో 1961-62 వ సంవత్సరంలో జనుముపంట బాగా పండిందని, ఇంత పంట దేశ విభజన జరిగిన తర్వాత ఎప్పుడూ పండలేదని తెలియ వచ్చింది.

ఇప్పటి సీజన్‌లో జనుము పంటగురించి అధికారులు అందజేసిన తుది అంచనా ప్రకారం 1960-61 లో 39.82 లక్షలబేళ్ళ ఉత్పత్తి జరగగా ఈ ఏడాదిలో 62.69 లక్షల బేళ్ళ జనుము పండినట్టుతెలుస్తున్నది. 1955 నుంచి 1961 వరకు సగటు సాలుసరి ఉత్పత్తి 43 80 లక్షల బేళ్ళు.

[1 వ పేజీ తరువాయి]

దృష్టిని కేంద్రీకరించడంవల్లనే ఈ చిక్కులు ఏర్పడినవని ఆయన ఆరోపించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ సమస్యను గురించి ప్రస్తావించి, ఆయనఇలాఅన్నారు:

"అమెరికా తలపెట్టిన వాతావరణంలో అణ్వస్త్ర పరీక్షలను ముందే సమర్థించాలన్న వుద్దేశ్యంతో పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు తాము సూచించిన అంతర్జాతీయ పర్యవేక్షణ పద్ధతిని రష్యా ఆమోదించాలని కోరుతున్నారు. అంటే అంతర్జాతీయ గూఢచారిత్వానికి అంగీకరించాలని దీని అర్థం.

"ఎన్ని అవాంతరాలు, చిక్కులు వచ్చినప్పటికీ, సమితి జనరల్ అసెంబ్లీ నిరాయుధీకరణ సభకు అప్పజెప్పిన కార్యక్రమాన్ని నెరవేర్చడానికి సోవియెట్ యూనియన్ శాయశక్తులా కృషి చేస్తున్నది."

క్రిస్మస్ దీవి చుట్టూ అణ్వస్త్ర పరీక్షల మండలం ఏర్పాటు

పసిఫిక్ మహా సముద్రంలోని బ్రిటిష్ దీవి క్రిస్మస్ చుట్టూ అణ్వస్త్ర పరీక్షల ప్రాంతాన్ని ఏర్పాటు చేసినట్టు అమెరికా ప్రకటించింది.

ఈ దీవికి ఎనిమిదివందల మైళ్ళ దూరంగా వుండవలసిందిగా విమానాలకు, నౌకలకు అమెరికా అణుశక్తిసంఘం హెచ్చరిక చేసింది.

ఈ హెచ్చరిక ఏప్రిల్ 15 వ తేదీనుంచి అమలులోకి వస్తుందని, ఆ తర్వాత ఎప్పుడైనా అణ్వస్త్ర పరీక్షలు జరుగవచ్చునని ఇందులో స్పష్టం చేయబడింది.

ప్రెసిడెంట్ కెనెడీ, బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌ల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఈ పరీక్షలు జరుగనున్నవి.

జరాప్కిన్ వివరణ

నిన్న నిరాయుధీకరణసభ ముగిసినతరువాత సోవియెట్ ప్రతినిధి పత్రికలవారితో ప్రసంగిస్తూ సభలో పూర్తిగా ప్రతిష్టంభన ఏర్పడిందని చెప్పారు.

మూడు సంవత్సరాలనుంచి జరుగుతున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధ చర్చలలో నిన్నటి సమావేశం "అతి నిరుత్సాహకరమైనట్టి" దని అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

దర్శనశాలల కేంద్రం సలహాసమితి సమావేశంలో చెప్పారు.

మన కున్న "మ్యూజియమ్"లే చాలా తక్కువ. వానిని బాగా పెంచాలి. వానిని రైఫైనరీ జనరల్ మేనేజర్ మేజర్ జనరల్ శారదానంద్ సింగ్ నేడు మాట్లాడుతూ, పబ్లిక్ రంగంలోని ఇండియా లోలిపెట్రోలు శుద్ధి కర్మాగారానికి చాలినంత ముడిపెట్రోల్ సప్లయి లేకపోవడంవల్ల పనిచేయడంలేదన్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, ఈ కర్మాగారంలో ప్రస్తుతం 13 వేల టన్నుల ముడి పెట్రోల్ నిల్వవున్నదని తెలియజేశారు.

ఇక్కడికి సమీపంలో వున్న నూనతి వద్ద 18 కోట్ల పెట్టుబడితో స్థాపించిన పెట్రోల్ శుద్ధి కర్మాగారం కిందటి జనవరి ఒకటవ తేదీనుంచి పనిచేస్తున్నది.

తోటపని కార్మికుల వేతనాల నిర్ణయం విషయమై కనీస వేతనాల సలహా సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేరళ కార్మికశాఖ మంత్రి శ్రీ అచ్యుతన్ ఈ నెల 3 వ తేదీన రాష్ట్ర అసెంబ్లీలో తెలియజేశారు.

నూజివీడులో కాలేజి స్థాపన

తాను శాయశక్తులా యత్నించగలనని మంత్రి శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు హామీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నూజివీడు మల్టిపర్పస్ హైస్కూలును కాలేజిగా మార్పించడానికి తాను శాయశక్తులా కృషి చేయగలనని మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు నిన్న హామీ నిచ్చారు.

నిన్న సాయంత్రం నూజివీడు హైస్కూలు వార్షికోత్సవంలో ఆయన ప్రసంగిస్తూ ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేసినవారు చాలా ఉన్నత పదవులలో వున్నారని, దీనిని కాలేజిగా మార్చడానికి తాను శాయశక్తులా కృషి చేయగలనని హామీ నిచ్చారు.

సభకు జిల్లా పరిషత్తు తాత్కాలికాధ్యక్షుడు శ్రీ ఎస్ ఆర్. వి జి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ మాకిరెడ్డి వీరభద్రరావు వార్షిక నివేదిక సమర్పించారు.

ఈ హైస్కూలులో 40 మంది ఉపాధ్యాయులు, పదిమంది సిబ్బంది, 850 మంది విద్యార్థులు వున్నారు.

ఎక్కువమార్కులు వచ్చిన విద్యార్థులకు ఆర్. డి. ఓ. శ్రీ దామోదరరెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

పట్టణ పౌరులు మంత్రికి ఘనంగా సన్మానం చేశారు.

సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు మంత్రిని పురవీధులలో ఊరేగించారు.

అనంతరం పది వేల మందితో పెద్ద బహిరంగ సభ జరిగింది. శ్రీ ఎస్. ఆర్. వి జి. నరసింహారావు అధ్యక్షత వహించారు

మంత్రి శ్రీ అప్పారావు ఉపన్యసిస్తూ, నూజివీడు తాలూకాలో బొగ్గు గనులను వెలికితీయించే విషయంలో తాను శాయశక్తులా కృషిచేస్తానని, ఈ గనులవల్ల పేద కార్మికులకు జీవనోపాధి లభిస్తుందని అన్నారు.

శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యం వంటివారి సలహా, సూచనలపై మద్య నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు పరచడానికి కృషిచేయగలనని ఆయన పేర్కొన్నారు.

సభకు నూజివీడు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ ఆకుల కాంతారాయుడు, శ్రీ దేవినేని రాజారావు ప్రభృతులు, పెక్కుమంది అధికారులు, అనధికారులు హాజరైనారు.

గౌహతి పెట్రోల్ శుద్ధి కర్మాగారం

పనిచేయడం లేదన్న వార్తలు నిజంకావని మేనేజర్ ప్రకటన

గౌహతి, ఏప్రిల్ 6—గౌహతి ఆయిల్ రిఫైనరీ జనరల్ మేనేజర్ మేజర్ జనరల్ శారదానంద్ సింగ్ నేడు మాట్లాడుతూ, పబ్లిక్ రంగంలోని ఇండియా లోలిపెట్రోలు శుద్ధి కర్మాగారానికి చాలినంత ముడిపెట్రోల్ సప్లయి లేకపోవడంవల్ల పనిచేయడంలేదన్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని, ఈ కర్మాగారంలో ప్రస్తుతం 13 వేల టన్నుల ముడి పెట్రోల్ నిల్వవున్నదని తెలియజేశారు.

ఇక్కడికి సమీపంలో వున్న నూనతి వద్ద 18 కోట్ల పెట్టుబడితో స్థాపించిన పెట్రోల్ శుద్ధి కర్మాగారం కిందటి జనవరి ఒకటవ తేదీనుంచి పనిచేస్తున్నది.

గ్రామీణ పారిశుద్ధ్యానికి ప్రాముఖ్య మివ్వాలి

డాక్టర్ టి. కనకరాజు ఉద్ఘాటన

రాజమండ్రి, ఏప్రిల్ 6—ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆంధ్రశాఖ అధ్యక్షులు డాక్టర్ టి. కనకరాజు ఈ నెల 2 వ తేదీన ఇక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బూటకపు మందులవాడకాన్ని మానిపించడానికి కృషి చేయాలని అన్నారు.

అంతకుముందు రాజమండ్రి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ ఎం. హనుమంతరావు మాట్లాడుతూ, డాక్టర్ కనకరాజు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర శాఖకు అధ్యక్షులు కావడం, రాజమండ్రికి గౌరవప్రదమైన విషయమని అన్నారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర శాఖ సమావేశం విజయవాడలో మే నెల మొదటి వారంలో జరుగగలదని శ్రీ కనకరాజు ఈ సందర్భంలో తెలియజేశారు.

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుసంఘటిత సంస్థగా రూపొందించడానికై ప్రతి సభ్యుడు ఆధునిక వైద్యంతో యోగ్యతను పొందినట్టు రిజిస్టరు చేసికోవాలని తను వాంఛిస్తున్నానని ఆయన తెలియజేశారు.

ఇతర వైద్య సంస్థల సమస్యలుకూడా పరిశీలించి వారికి సహకరించాలనికూడా తాను ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఆయుర్వేదం, హోమియోపతి, యూనానిమొదలగు వైద్యవిధానాలను మిశ్రమం చేయడం వాంఛనీయం కాదని ఆయన చెప్పారు పంచవర్ష ప్రణాళిక పథకాలలో ఆరోగ్యానికి ముఖ్యావసరమైన మంచినీటి సరఫరా, మురుగుపారుదల పథకం మున్నగు వాటికి ప్రాముఖ్యత నివ్వాలని ఆయన ఉద్ఘాటించారు. మూడవ ప్రణాళికలో గ్రామీణ పారిశుద్ధ్యానికి ఎక్కువ ప్రాముఖ్యత నివ్వాలని ముఖ్యంగా మంచినీటి సరఫరా పథకాలని అమలు జరగాలని ఆయన చెప్పారు.

డాక్టర్ల కొరతలు తీర్చడానికై సుశిక్షితులు కాని, వైద్యులను తయారుచేయడం వాంఛనీయంకాదని శ్రీ కనకరాజు ఉద్ఘాటించారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధం చర్చలు

జెనీవా, ఏప్రిల్ 4— అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్యపై ఏర్పాటైన మూడు రాజ్యాల ఉపసంఘం వచ్చే వారం మళ్ళీ చర్చలపై నిరాయుధీకరణ సభకు నివేదించాలని తమ దేశం కోరిందని ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్థర్ లాల్ నేడు చెప్పారు.

ఎవరు పరీక్షలు జరిపినా ప్రపంచ తీవ్ర నిరసనకు గురికావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

కృష్ణాజిల్లా పరిషత్తు సభ్యత్వానికి శ్రీ జి.ఎస్. రాజు రాజీనామా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 6—శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్ రాజు కృష్ణాజిల్లా పరిషత్తు సభ్యత్వానికి మార్చి 29 వ తేదీన రాజీనామా ఇచ్చినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఆయన పశ్చిమ గోదావరిజిల్లా పరిషత్తు సభ్యత్వం స్వీకరించినట్టు తెలుస్తున్నది.

ఈవేళ...

వైజ్ఞానిక పరిజ్ఞాన పరివ్యాప్తి కోసం....

అసలు లేదు ఎందుకు జరుగుతున్నదో తెలియనప్పుడు అన్నీ అద్భుతంగా కానవస్తాయి, ఆ కిటుకేదో తెలిస్తే అహా ఇదా అనిపించక మానదు. అదే జ్ఞానం, విజ్ఞానం.

సూర్యుడు తూర్పునే ఎందు కుదయించాలి; పడమటే ఎందుకు క్రుంకాలి; చంద మామ అలా తగ్గుతూ, హెచ్చుతూ ఎందుకుండాలి; నక్షత్రాలు క్రిందపడిపో వేమిటి? భూమి క్రుంద్రిపో దేమిటి?

ఇలాంటి సవాలక్ష ప్రశ్నలకు సమాధానం తెలియ నప్పుడు అన్నీ దైవమాయగానో, ప్రకృతి చిత్రంగానో, అసలు అంతుతెలియని విచిత్రాలుగానో ఉండిపోతాయి.

అది జ్ఞానమూ కాదు, విజ్ఞానమూ కాదు ఆ జ్ఞానం ఎప్పుడూ ఆశ్చర్యకరంగానే అన్నిటినీ చూస్తుంది. విశ్వలీలను చూచి విస్తుపోతుంది.

★

అలా కాక అన్నిటికీ హేతు వేమిటి అన్న జిజ్ఞాస ఏనాడో అనాదికాలంలోనే మనిషికి కలిగింది.

అప్పటినుంచీ ఈ ప్రకృతి రహస్యాలను-చిన్నవానిని, పెద్దవానిని-తెలుసుకొని ఇంతే కదా అని పెదవి విరుస్తూ, మనిషి ముందుకు సాగుతూనే ఉన్నాడు.

సూర్య చంద్రాదులనుగూర్చి, ఖగోళాన్ని గూర్చి ఎప్పుడో ఆర్యభటుడు,వరాహ మిహిరుడు పరిశోధనలు చేసి, లెక్కలు కట్టి అద్దంలా వుంచారు: ఇదిలా అని వివరించారు.

అలా అలా ప్రతి విషయం సహేతుకంగా వివరిస్తూ మన శాస్త్రాలెన్నో వర్ధిల్లినవి.

★

అలాగే సృష్టి రహస్యాన్ని గూర్చి, వాని వెనుక ఉన్న సూత్రాలను గూర్చి ఒకవేపు శాస్త్రాలు, దర్శనాలు విడిగి విప్పారుతుండగా, వేదాంతులు వివరించుకుంటూ పోతుండగా, రకరకాలుగా అన్నిటిలోని గుట్టు మట్టులు తెలియరాసాగినవి.

మన మలా కొన్నాళ్ళకు వదలివేసిన ఆ దారినలా పట్టుకొని నడవడం మానివేశాము.

తిరిగీ ఆధునిక వైజ్ఞానిక విజృంభణంతో అన్ని దేశాలలోనూ ఈ పరిశోధనల, ఈ గుట్టును కనుక్కునే ప్రయత్నాలు బలిసినవి. మన దేశంలోనూ వీని వివరం కనుక్కునేందుకు జతనం జరుగుతూ వస్తున్నది

★

ఈమధ్యనే పరమాణు రహస్యాల మొదలు, సాపేక్ష సిద్ధాంతంవంటి వాని మొదలు అనేకం మనిషికి తెలియవచ్చినవి. ఎన్ని అద్భుత మాత్రలుగా ఉన్నవానినో అతి వివరంగా తెలియజెప్ప జాలినవి.

ఇవన్నీ పెరిగి నట్టల్లా ఊరకే అవలా సిద్ధాంతాలు, సూత్రాలుగా మాత్రమే నిలిచిపోలేదు! వాటి ఆసరాలో టెక్నాలజీ అభివృద్ధి చెందింది. ఎన్నో యంత్రాలు వెలిసినవి. ఎన్నింటకో కొత్తరూపాలు వచ్చినవి. ఒకవేపు శుద్ధ విజ్ఞానం, మరొకవేపు దాని ఆసరాతో మనిషికి పనికివచ్చే యంత్రాదులను చేసుకునే పారిశ్రామిక విజ్ఞానం, ఈ రెంటితో మనిషికి కావలసిన సౌఖ్యప్రద ప్రపంచ నిర్మాణంలో సులువు. - ఇలా ఈ ధార ప్రవహిస్తూనే ఉన్నది.

వానితోపాటు ఆ విజ్ఞానాన్నే ఉపయోగించి మనిషిని పాడుచేసి భస్మం చేసే ఆయుధాలూ అవీ బయలుదేరుతున్నవి.

ఏవి ఏమైనా కొన్నిటిని పట్టి అద్భుతాల క్రింద పడివేయడం మనిషి మానివేశాడు.

★

మరి ఇంతగా పెరుగుతున్న విజ్ఞానం ఏ కొందరికో తెలిస్తే లాభంలేదు. అన్ని విషయాలు శాస్త్రీయంగా చెప్పేందుకు తెలియకపోయినా కొన్ని ఎందుకలా ఉన్నవో చూచాయగా ప్రతివారికీ తెలియాలి.

అందుకే "పాపులర్ సైన్స్"అన్నది అభివృద్ధి చెందుతున్నది. వైజ్ఞానిక విశేషాలను పదుగురికి తెలిసేలా ఎన్నో పుస్తకాలూ, కరపత్రాలూ, చిత్రాలూ అవీ ఇవీ అనంతంగా వస్తున్నవి.

వాని పెరుగుదల ఇతర దేశాలలో సామాన్య జ్ఞానం పెంపొందుటకు విశేషంగా ఉపయోగపడుతున్నది.

అలాగే మనకూ రావాలి. ఎన్నటినో తెలియజేసు కొనాలి. అందుకు కేవలం గ్రంథాలు చాలవు.

అందుకై ఎన్నో వస్తు ప్రదర్శనశాలలు అవసరం.

అలాంటి వాని ద్వారా శాస్త్రీయ విజ్ఞానం ప్రచురవ్రచాలని, ఇంటింటికీ అవి జ్ఞానాన్నిస్కొనిపోవాలని ప్రొఫెసర్ థాకర్ వస్తు ప్రదర్శనశాలల కేంద్రం సలహాసమితి సమావేశంలో చెప్పారు.

మన కున్న "మ్యూజియమ్"లే చాలా తక్కువ. వానిని బాగా పెంచాలి. వానిని ఆధునిక పరికరాలతో నింపాలి. నేటి అభినవ విజ్ఞాన ప్రభుతాలైన విచిత్రాలను వివరించేట్టుగా వానిలో కొన్ని విభాగాలు ఏర్పాటు చెయ్యాలి.

ఇవి ప్రతి రాష్ట్రంలోను విరివిగా ఏర్పడాలి.

కొన్ని పురాతన వస్తుసంతతిని చూపేవైతే, మరికొన్ని ప్రదర్శనశాలలు నవీన విశేషాలను చూపేవిగా, వాని రహస్యం విప్పి చెప్పేవిగా పెంపొందాలి.

అలా అయినప్పుడే మన మామూలు మనిషి వాని అంతర్యం గ్రహించగలుగుతాడు. వాని పరిజ్ఞానం అలా పెరుగుతుంది

ఆ విజ్ఞాన మెంతగా సర్వసామాన్యంగా దేశంలో వ్యాపిస్తే అంతగా అజ్ఞాన తిమిరం దూర మవుతుంది.

అందు కేదో గట్టి ప్రయత్నం జరగాలి.

—విశ్వేశ్వర.

జనవాక్యం

విజయవాడలో అధికమౌతున్న లారీ ప్రమాదాలు

విజయవాడ పట్టణంలో ముఖ్యంగా బందరు రోడ్డుమీద ఇంతవరకు చెక్కలేనన్ని లారీ ప్రమాదాలు జరుగుతూ వున్నవి. కాని, ఇంతవరకు ఈ ప్రమాదాలు జరగడాన్ని పరిశీలించి ప్రమాదాలను అరికట్టడానికి ట్రాఫిక్ డిపార్టుమెంటుకు సంబంధించినవారు ఎవరూ ఏ మాత్రం చర్యలు తీసుకోలేదు. బందరు రోడ్డుమీద వున్న అమెరికన్ ఆసుపత్రినుంచి "ఆంధ్రజ్యోతి" ఆఫీసుకు కొంతదూరంలో వున్న పెట్రోలు బంకు లోపలనే ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నవి.

ఈ ప్రమాదాల నివారణకు విజయవాడ డి. ఎస్. పి. గారు ఇటీవల లారీడ్రైవర్లకు ఒక హెచ్చరిక చేశారు, అవి మామూలుగా ట్రాఫిక్ డిపార్టుమెంటులో ఇదివరకు వున్ను నిబంధనలేనని తెలుస్తున్నది. దాన్ని గుర్తించి, పట్టణంలో లారీలను స్పీడ్‌లిమిట్ ప్రకారం నడపాలి; ఎదురుగా లారీగాని, కారుగాని వచ్చినప్పుడు లైట్లు ఆర్పి సిగ్నల్సు చేసుకొని అమీద నడపాలని కొన్ని నియమాలను వివరించారు, కాని, ఈ నియమాలు ఇంతవరకు ట్రాఫిక్ డిపార్టుమెంటు అధికారులచే లైసెన్సుపొందిన డ్రైవర్లకు తెలియకపోవడమంటే బహు శోచనీయం.

పెంటనే పట్టణ ప్రాంతంలో ప్రతి మెయిన్‌రోడ్డుమీద స్పీడ్ లిమిట్ తెలిపే బోర్డులుపెట్టించి, ఆ స్పీడ్ లిమిట్ తెలిపే బోర్డును చూసిన ప్రతి డ్రైవరు అదే ప్రకారం లారీను నడుపుతాడా లేదా అని సోదాచేయడానికిగాను మెయిన్ రోడ్ల మీద ఒక మైలుకు ఒక ట్రాఫిక్ పోలీసును ఏర్పాటు చేసి, ఈ నియమ నిబంధనలు ప్రతి డ్రయివరు పాటించి, వారికి పూర్తిగా అలవాటు అయ్యేంతవరకు ట్రాఫిక్ పోలీసుల ద్వారా ఈ కార్యక్రమాన్ని నెరవేర్చి తద్వారా ప్రజలను విశలాంగులుగా మార్చివేస్తున్న ఈ ట్రాఫిక్ ప్రమాదాలను అరికట్టి ప్రజలకు రక్షణ కల్పించవలసిందిగా కోరుతున్నాను.

మాచర్ల వీరభద్రయ్య,
లబ్బీపేట, విజయవాడ-2.

* * *

కర్నూలులో రహదార్ల అభివృద్ధి

పురపాలక సంఘ సభ్యులు శ్రీయుతులు ఆర్. యల్లప్ప, ఎస్. సి. లక్ష్మియ్యగార్లు ఇలా ప్రకటిస్తున్నారు.

"కర్నూలు పట్టణ లో వేసవికాలంవచ్చేకొలది నీటియద్దడి అధిక మౌతున్నది. మురికివీటలు, రహదారులు మామూలుగానే వున్నాయి. పురపాలక సంఘంలో జరిగిన అభివృద్ధి పన్నులు చెరగడమే. పనులు జరగలేదు.

"రహదారుల విషయంలో మాసుందాషా దర్గావద్ద చిల్లారి, కుమ్మరివీధి, జొహరాంకు వద్ద హంద్రీనది అడ్డం వున్నది. దానిపై తాత్కాలికమైన వంతెన నిర్మిస్తే కనీసం వాహనాలకు హైస్కూలును చేర్చడానికి వీలు కలుగుతుంది. కొత్తపేట, నరసింగరావు పేటలలోకూడా దారులు సరిగాలేవు.

బస్సుస్టాండు విషయంలో కొండారెడ్డి బురుజు వద్ద మురికిగా వుంటుంది. బస్సుస్టాండులో ప్రయాణీకులకు మంచినీటి వసతి లేదు.

"ఈ విషయంలో మునిసిపల్ కమిషనర్ ఆరోగ్య శాఖాధికారి, ఇంజనీరు, పురపాలక సంఘాధ్యక్షుడు కలసి తగు శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ ఆర్. యల్లప్ప,
శ్రీ ఎస్. సి. లక్ష్మయ్య,
కర్నూలు పురపాలక సంఘ సభ్యులు.

* * *

లైబ్రేరియన్లు-శిక్షణ తరగతులు

ఇటీవల ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి ఆధ్వర్యాన లైబ్రేరియన్ సర్టిఫికేటు పరీక్షలు-తరగతులు. పట్టభద్రులు మొదలు స్కూలుఫైనలు వరకు యోగ్యతలకు సంబంధించి వున్న వారందరిని కలిపి ఒకే శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. అందు కేవలం ఇంగ్లీషులోనే ఉపన్యాస ధోరణిలో లెక్చెలర్స్ చెప్పుకుపోతుంటారు. వివిధ యోగ్యతలు గల వీరికి చెబితివారి ముందు శంఖం పూదినట్లు. అధికంగా వున్న సిలబస్‌ను మూడు మాసాలలో పూర్తి చేయడం పలన విద్యార్థులు చదవడానికి, కృతార్థులు అవడానికి ఏమీ అనుకూలంగా లేదు.

కనుక కాలాన్నబట్టి ప్రణాళికను, ప్రణాళికనుబట్టి కాలాన్ని నిర్ణయించి సాధ్యమైనంతవరకు తెలుగులోనే ఉపన్యాసములు ఇచ్చి ఎక్కువ మంది కృతార్థులు కావడానికి తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

ప్రస్తుతం లైబ్రేరియన్‌లుగా పనిచేస్తూ, ట్రైనింగు పొందడానికి వచ్చినవారిని కృతార్థులు కావాలనే సిద్ధాంతం చేయడం కంటె కొన్ని ప్రభుత్వ శాఖలలో శిక్షణ జరిపినట్లుగా శిక్షణ పూర్తి చేయించి సర్టిఫికేట్లు ఇచ్చే పద్ధతి ఏర్పాటు చేస్తే బాగుండగలదని విశ్వవిద్యాలయ అ

ఇండో-పాక్ సంబంధాలు యథాపూర్వ పరిస్థితి

అందువల్లనే, అవి సైనికవ్యయం తగ్గించలేదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ రస్క్ వివరణ

ఉభయదేశాల మధ్య సామరస్య సాధనకై తాము చేసిన ప్రయత్నాలు ఫలించలేదని స్పష్టీకరణ

వాషింగ్టన్, ఏప్రిల్ 6—

ఇండియా, పాకిస్తాన్‌లు తమ సైనిక సిబ్బందులను తగ్గించుకొనడానికి వీలుగా వాటి మధ్య సంబంధ బాంధవ్యాలు తగినంతగా అభివృద్ధి కాలేదని అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న స్పష్టం చేశారు.

అమెరికా సెనెట్ విదేశ వ్యవహారాల సంఘంలో ఆయన మాట్లాడుతూ, కాశ్మీర్ మీదున్నగు సమస్యలను పరిష్కరించుకొనడంలో ఇండియా, పాకిస్తాన్‌లకు తోడ్పడాలని అమెరికా ప్రయత్నించిందని, కాని ఈ ప్రయత్నాలకు ఇంతవరకు చెప్పుకోదగిన ఫలితం చేకూరలేదని అన్నారు.

1962-63 వ సంవత్సరం విదేశ సహాయం బిల్లుపై సెనెట్ సంఘంలో శ్రీ రస్క్ ప్రభుత్వం తరపున మాట్లాడుతూ ఈ విషయాలను వెల్లడించారు.

డెమొక్రాటిక్ పార్టీ సభ్యుడు శ్రీ స్టూవర్ట్ సిమింగ్టన్ ఇండో-పాకిస్తాన్ సంబంధాలపై శ్రీ రస్క్‌ను అనేక ప్రశ్నలు వేశారు.

శ్రీ జవహర్‌లాల్ శాంతి దూతగా ప్రపంచం లో ప్రశంసింపబడుతున్నారని, ఆయన, ఆయన సైన్యం ప్రపంచంలోని పెద్ద సైన్యాలలో ఒకటని. అంతేకాక, ఆ ప్రాంతంలోని ఇతర దేశాల సైన్యాలకంటె ఇండియా సైన్యాలు అనేక రెట్లు పెద్దవని ఆయన అన్నారు.

గడచిన ఏడాది ఇండియా గోవాలో సైనిక చర్య తీసుకున్నదని, కాశ్మీర్ సమస్య విషయంలో సంభాషణలు జరపడానికి నిరాకరించిందని సిమింగ్టన్ అన్నారు.

ఇందుకు శ్రీ రస్క్ సమాధానం చెబుతూ, నిరాయుధీకరణ సమస్య ఒకటి, రెండు అగ్రరాజ్యాలకు మాత్రమే సంబంధించినది కాదని, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో కూడా ఆయుధోత్పత్తిపోటీ జరుగుతున్నదని తాము జెనీవా సభలో పేర్కొన్నామని చెప్పారు.

అమెరికా ఆర్థిక సహాయం లేకుండా ఇండియా ఇంత బ్రహ్మాండమైన సైనిక వ్యయాన్ని భరించ గలదని మీరు భావిస్తున్నారా? అని రస్క్‌ని శ్రీ సిమింగ్టన్‌ను ప్రశ్నించారు.

ఆ ప్రాంతంలో వున్న పరిస్థితులను పురస్కరించుకుని, కేవలం ఆర్థిక కారణాల వల్ల తన సైన్యాన్ని శ్రీ నెహ్రూ తగ్గించుకోనే అవకాశం లేదని శ్రీ రస్క్ ప్రత్యుత్తరమిచ్చారు.

అమెరికా సహాయం తగ్గితే, ఇండియా ఆర్థిక ప్రణాళికలు త్వరితంగా అమలు జరిగే అవకాశం లేదని శ్రీ రస్క్ స్పష్టీకరించారు

ఇండియా సేనలలో నూటికి 15 వంతులు మాత్రమే చైనాసరిహద్దులలో కేంద్రీకరించబడినవని తనకు తెలిసిందని, అనేక దేశాల నుంచి ఇండియా ఆయుధాలను సేకరించినట్టు తనకు తెలిపిందని శ్రీ సిమింగ్టన్ చెప్పారు.

రష్యా-చైనా సంబంధాలు

వెనుకబడిన దేశాలకు ఇటీవల సోవియెట్ రష్యా 280 కోట్ల డాలర్లు సహాయంచేయగా, కమ్యూనిస్టు చైనా 40 కోట్ల డాలర్లు ఇచ్చిందని, ఈ విషయంలో నాయకత్వానికి ఈ రెండు దేశాలు పోటీ పడుతున్నవా? అని రిపబ్లికన్ సభ్యుడు అలెగ్జాండర్ విలీ ప్రశ్నించారు.

మాస్కో, పెకింగ్‌ల మధ్య తీవ్రమైన విభేదా లున్నమాట నిజమేనని శ్రీ రస్క్ చెప్పారు

విదేశాలకు సహాయం చేసే నిమిత్తం 4½ కోట్ల 15 లక్షల డాలర్లు మంజూరు చేయవలసిందిగా తాము కోరుతున్నామని శ్రీ రస్క్ చెప్పారు.

ఇండియా చే ఆయుధాల కొనుగోలు

ఇతర దేశాల నుంచి ఇండియా ఆయుధాలను కొంటున్నమాట నిజమేనని, కొన్నింటిని అమెరికానుంచి కూడా క్రయం చేసిందని ఆయన చెప్పారు.

1956-61 మధ్య ఇండియా రక్షణ వ్యయం నూటికి 20 నుంచి 15 వంతుల వరకు తగ్గిందని, ఇందువల్ల ఇండియా ఆర్థికాభివృద్ధికై ఎక్కువ ఖర్చుపెట్టడానికి అవకాశం చిక్కిందని శ్రీ రస్క్ విశదీకరించారు.

సెనెటర్ సిమింగ్టన్ మాట్లాడుతూ, పాకిస్తాన్‌కు ముగ్గురు శత్రువులు వున్నారని, అవి వాకియా, పోలెండ్‌లతో ఈక్వెడార్ దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకొంది.

ఈ దేశాలతో దౌత్య సంబంధాలు రద్దు చేసుకోవాలని మంత్రివర్గం గత శనివారం నిర్ణయించుకుంది. ఆ నిర్ణయాన్ని నిన్న అమలు జరిపారు.

కేరళ 'ఆయుర్వేద అభివృద్ధి మండలి' ఈనెల మూడవ తేదీన త్రివేండ్రంలో ఒక సభ జరిపి అయుర్వేదాన్ని ప్రోత్సహించి అభివృద్ధిలోకి తేవడానికై కృషి చేయాడానికి తీర్మానించింది.

కేంద్ర మంత్రి శ్రీ మనూభాయ్ షా అధ్యక్షతన ఏప్రిల్ 2 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన లఘు పరిశ్రమల సంస్థ సమావేశం

నిరాయుధీకరణ ఒప్పందం

అమెరికా కొత్త ముసాయిదా

జెనీవా, ఏప్రిల్ 4 — నేడిక్కడ 17 రాజ్యాల నిరాయుధీకరణ సభ అణ్వస్త్ర పరీక్షల నిషేధం సమస్య చర్చ ముగింపు సమావేశంలో అమెరికా అంగీకారం కుదిరే అవకాశం గల నిరాయుధీకరణ ఒప్పందం ముసాయిదా మొదటి భాగాన్ని సమర్పించింది.

అమెరికా సమర్పించిన మొదటిభాగంలో నిరాయుధీకరణ ఒప్పందం ఆశయాలు, అనుసరించదగు సూత్రాలను వివరించారు.

మార్చి 15 వ తేదీన శ్రీ గ్రోమికో ప్రవేశపెట్టిన సోవియెట్ ముసాయిదా ఒప్పందంలోని మొదటి అంశాలకంటే తమ ప్రతిపాదనలు సమగ్రంగా వున్నాయని అమెరికా ప్రతినిధి శ్రీ డీన్ కొత్త ప్రతిపాదనలను ప్రవేశపెడుతూ అన్నారు

అమెరికా ముసాయిదా ఒప్పందం మొదటిభాగం ఒప్పందం లక్ష్యాలను, సూత్రాలను వివరిస్తున్నదని ఆయన చెప్పారు

నిరాయుధీకరణపై అమెరికా, సోవియెట్ ప్రతిపాదనలను పోలుస్తూ కెనడా ప్రతినిధి శ్రీ బరన్స్ ఒక నివేదికను సమర్పించారు.

గాగ్ దీవిలో డచ్, ఇండొనీసియన్‌ల భీషణ సమరం

జకర్తా, ఏప్రిల్ 4— పశ్చిమ న్యూగినీకి సమీపంలోని గాగ్ దీవిలో డచ్ సైనికులకు, సాయుధులైన యువకులకు మధ్య భీషణ సమరం జరుగుతున్నదని జకర్తా రేడియో ప్రకటించింది.

గాగ్ దీవిలోని ప్రజలపై డచ్ సైనికులు విచ్చలవిడిగా తుపాకి కాల్పులు జరుపుతున్నారని ఈ రేడియో వెల్లడించింది.

గోవా దిగుమతి విధానం

ఏడురకాల వస్తువులపై నిషేధం

పంజిం, ఏప్రిల్ 6— గోవా దిగుమతుల విధానాన్నమనుసరించి, ఏడురకాల వస్తువుల దిగుమతిని నిషేధిస్తూ, గోవా అధికారులు ఈ నెల మూడవతేదీన ఒక ప్రకటనచేశారు.

ఈ వస్తువులు, బంగారం, వంద రూపాయలకు పైబడిన వెలగల గడియారాలు, సిగరెట్ వెలిగించే సాధనాలు, ట్రాన్సిస్టర్ రేడియోలు, రిఫ్రిజిరేటర్లు, 25 రూపాయల వెలకు మించిన పాంటెన్ పెన్నులు - అని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఇతర వస్తువులకు సంబంధించి నంతవరకు, 1961 సంవత్సరంలో మొదటి మూడు నెలల కాలంలోను గోవా, డయ్యూ డామన్లలోనికి దిగుమతి చేయబడిన వస్తువులలో ఏభై శాతం వస్తువులు ఇతరనుంచి దిగుమతి చేసుకొనడానికి అనుమతించారు.

1961 డిశంబరు 18 వ తేదీ తర్వాత దిగుమతి చేయబడే అన్ని వస్తువులకు, దిగుమతి లైసెన్సులు పొందడం అవసరమని ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఈ లైసెన్సులపద్ధతి పోర్టు పార్శ్వాలకు కూడ వర్తిస్తుందని ఆ ప్రకటనలో వెల్లడించారు.

అల్జీరియా అంతటా దౌర్జన్యవాదుల దాడులు

పదిమంది ముస్లింల మృతి

అల్జీర్స్, ఏప్రిల్ 5—అల్జీరియా వ్యాప్తంగా రహస్య సైనికోద్యమ సంస్థ నిన్న జరిపిన దౌర్జన్య చర్యలలో కనీసం పదిమంది ముస్లింలు మరణించారు, అనేకమంది గాయపడ్డారు.

ఓరాన్‌లో జరిగిన దౌర్జన్యచర్యలలో ఆరుగురు ముస్లింలు, ఒక యూరోపియన్ మరణించారు, నలుగురు యూరోపియన్‌లను అపహరించారు.

ఈ దౌర్జన్య చర్యలవల్ల నిన్న ఓరాన్‌లోని ఒక తపాలా కార్యాలయానికి 58 వేల న్యూఫ్రాంకుల నష్టం వాటిల్లినది.

సిడీబెల్ - అచ్చెవ్‌తో రహస్య సైనికోద్యమం కాల్పులవల్ల ఇద్దరు ముస్లింలు మరణించగా వెయ్యిమంది ముస్లింలు ప్రదర్శనాలు జరిపారు. పోలీసులు, ఫ్రెంచి సైనికులు బాష్పవాయువు ప్రయోగించిన తర్వాత ఈ ప్రదర్శకులు తమ ప్రదర్శనలను విరమించుకొన్నారు.

రహస్య సైనికోద్యమ సంస్థ పరుసగా జరిపిన అయిదు దాడులలో అల్జీర్స్‌లో ఒక ముస్లిం మరణించాడు. ముగ్గురు గాయపడ్డారు.

జోన్‌లో ఒక ప్లాస్టిక్ బాంబు ప్రేలుడు ఫలితంగా ఒక కారు విధ్వంసమైనది. ఫిలిప్వీల్‌లో మూడు ప్లాస్టిక్ బాంబు ప్రేలుళ్ళు సంభవించినవి.

అల్జీర్స్‌లో ప్లాస్టిక్ బాంబు ప్రేలుడు

అల్జీర్స్, ఏప్రిల్ 4— నేడిక్కడ ఒక దంత వైద్యుని భవనంలో 10 పౌండ్ల ప్లాస్టిక్ బాంబు ప్రేలడంవల్ల ఆ ప్రక్కనే పోతున్న ఒక ముస్లిం గాయపడ్డాడు.

ఫ్యాక్టరీ కార్మికులు వెడుతున్న గుర్రపు బగ్గీపై అజ్ఞాతవ్యక్తి ఒకరు తుపాకితో కాల్చడమువల్ల మరొక ముస్లిం గాయపడ్డాడు.

ఓరాన్‌లో సంభవించిన కాల్పుల సంఘటనలో ఒక యూరోపియన్ మరణించాడు

క్యూబా, పోలెండ్‌లతో ఈక్వెడార్ దౌత్య సంబంధాలు రద్దు

క్విటో, ఏప్రిల్ 4— క్యూబా, చెకొస్లొవాకియా, పోలెండ్‌లతో ఈక్వెడార్ దౌత్య సంబంధాలు తెగతెంపులు చేసుకొంది.

ఈ దేశాలతో దౌత్య సంబంధాలు రద్దు చేసుకోవాలని మంత్రివర్గం గత శనివారం నిర్ణయించుకుంది. ఆ నిర్ణయాన్ని నిన్న అమలు జరిపారు.

21 మంది పోర్చుగీసు ఖైదీలు స్వదేశ ప్రయాణం

పంజిం ఏప్రిల్ 6—గోవాను విడిచి వెళ్ళిపోదలచిన 21 మంది, పోర్చుగీసు ఖైదీలకు ప్రయాణ సౌకర్యాలు కలుగజేయబడినవని, మిలిటరీ గవర్నర్ ఈ నెల నాల్గవ తేదీన ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఈ ఖైదీలలో ఒకరైన డాక్టర్ అకాసియో సరియావా మాజీ పోర్చుగీసు ప్రభుత్వంలో ఆరోగ్యశాఖ డైరెక్టర్‌గా పనిచేశారు. ఈయన గత ఒకటవతేదీన ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి లిస్బన్ వెళ్ళారు.

ఎనిమిదిమంది పోర్చుగీసు ఖైదీలు (పౌరులు) ఈ నెల రెండవ తేదీన గోవా వదలి వెళ్ళారు.

కాశ్మీర్ సమస్య

భద్రతా సంఘంలో చర్చకు పాకిస్తాన్ ప్రయత్నాలు

రాష్ట్రప్రజల నిర్ణయాన్ని మార్చలేవని జమ్మూలో ఘులాం మహమ్మద్ ఉద్ఘాటన

జమ్మూ, ఏప్రిల్ —6

కాశ్మీర్ సమస్యను భద్రతా సంఘంలో లేవనెత్తడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలు ప్రజల నిర్ణయాన్ని మార్చలేవని ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు

జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ తాము ఇండియాలో కలసివుండే విషయమై జమ్మూ, కాశ్మీర్ ప్రజలుచాలాకాలంక్రితమే ఒక నిర్ణయంతీసుకొన్నారని కూడా ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్న సహాయంలో కోటి రూపాయలు తగ్గించ వలసిందిగా ఆర్థిక విచారణ సంఘం చేసిన సిఫారసులవల్ల రాష్ట్ర ప్రణాళిక దెబ్బతింటుందని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్ ఎన్నికలు చెల్లనేరవని ప్రకటించాలని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రకటనలను గురించి ప్రస్తావిస్తూ ప్రజల నిర్ణయాన్ని ఎవరూ త్రోసిపుచ్చజాలరని, కాబట్టి ఆ విధంగా ప్రకటించ వలసిన ప్రశ్నలేదని కాశ్మీర్ ప్రధాని స్పష్టపరిచారు.

భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్యపై చర్చ

ఈ నెల 24వ తేదీన జరుగుతుందట

న్యూయార్క్, ఏప్రిల్ 6— కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘం ఈ నెల 24వ తేదీన చర్చ జరుపవచ్చునని సమితిలోని పాకిస్తాన్ ప్రతినిధివర్గం సన్నిహిత వర్గాలు నిన్న ఇక్కడ తెలియజేశాయి.

భద్రతాసంఘం సభ్యులతో ఈ విషయమై సంప్రదింపులు జరిగినవని, 24వ తేదీ చాలా మందికి ఆమోద యోగ్యంగా వుందని వారు చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై ఈ నెల 24వ తేదీన చర్చ జరపవలసిందిగా పాకిస్తాన్ కోరలేదని భద్రతాసంఘం స్వయంగానే ఈ నిర్ణయం చేసిందనికూడా ఆ వర్గాలు వెల్లడించాయి.

గత ఫిబ్రవరిలో ఈ సమస్యపై భద్రతా సంఘంలో పాకిస్తాన్ ప్రతినిధి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్, ఇండియా ప్రతినిధి శ్రీ వి. సి. ఎస్. ఝూలు ప్రసంగించారు. ఈ సమస్యనుగురించి చర్చను మార్చి 1వ తేదీవరకు వాయిదా వేయవలసిన ఫిబ్రవరిలో భద్రతాసంఘం సభ్యులు నిశ్చయించారు.

రామకృష్ణడాల్మియా అప్పీల్ త్రోసివేత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—భారత్ ఇన్సూరెన్స్ కంపెనీ నిధుల విషయంలో కుట్ర నమ్మక ద్రోహం నేరాలపై తనకు శిక్షను విధిస్తూ చెప్పిన తీర్పుపై రామకృష్ణడాల్మియా దాఖలుచేసిన అప్పీల్ పిటిషన్‌ను తోసివేస్తూ సుప్రీంకోర్టు నేడు తీర్పుచెప్పింది.

భారత్ ఇన్సూరెన్స్‌కంపెనీ ఏజెంట్ జి. ఎల్. చౌధాణీ, భగవతి ప్రింటింగ్ కంపెనీ ప్రొప్రయిటర్ విష్ణుప్రసాద్, భారత యూనియన్ ఏజన్సీస్ అకౌంటెంట్ ఆర్. వి. గుప్తాలు పెట్టుకున్న అప్పీల్ దరఖాస్తులను కూడా కోర్టు నిరాకరించింది.

హైకోర్టు విధించిన శిక్షలను కూడా సుప్రీంకోర్టు భాయపరచింది.

డాల్మియాకు రెండేళ్ళ విడిచిపెడు, లాభాలికి రెండేళ్ళ కఠిన జైలుశిక్ష, గుప్తాకు ఆరుమాసాల కఠినశిక్ష, విష్ణు ప్రసాదుకు కోర్టువేళ పూర్తి అయ్యేవరకు శిక్షలు విధింపబడ్డాయి.

రాష్ట్రంలో నాలుగు కొత్త కేంద్ర గిడ్డంగుల ప్రారంభం

1961 - 62 లో జరిగినకృషి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—1961 - 62 వ సంవత్సరంలో దేశంలో కేంద్ర గిడ్డంగుల సంఖ్య నలభైనుంచి అరవైవరకు పెరిగింది.

అందులో ఈ ఏడాదిలో ఏడు గిడ్డంగులను మాత్రమే ప్రారంభించాలని అనుకున్నారని, కాని చివర్తా ఈ సంఖ్య ఇరవైవరకు పెరిగిందని అధికారప్రకటన తెల్పుతున్నది.

ఈ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, దుగ్గిరాలలో కొత్త గిడ్డంగులను ప్రారంభించారు.

ఈ మేడాదిలో కేంద్ర గిడ్డంగులలో వస్తువుల నిల్వప్రమాణం 79 000 టన్నుల నుంచి 1.20లక్షల టన్నులవరకు హెచ్చింది అంటే నూటికి యాభైవంతుల పైగా స్టోరేజి కెపాసిటీ పెరిగిందన్న మాట.

ఏప్రిల్ 16 వ తేదినుంచి 22 వ తేదీ వరకు గిడ్డంగుల సప్తాహం జరుగుతుంది.

అహూజా హత్యకేసు

క్షమాభిక్షకై నానావతిచే పత్రాల దాఖలు

బొంబాయి, ఏప్రిల్ 6— ప్రేమ్ ఆహూజాను హత్యచేసిన నందుకుగాను యావజ్జీవ శిక్ష విధించబడిన కమాండర్ నానావతిని దయదల్చి శిక్షనుంచి విడుదల చేయాలని కోరుతూ నాలుగు క్షమాభిక్ష పత్రాలను మహారాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీప్రకాశకు అందచేయబడాయి.

ఈ నాలుగు పత్రాలలోను మూడు, పసిబిడ్డ గల నానావతి కుమారుడు, అతని భార్య సిల్వియా నానావతి, వృద్ధ తల్లిదండ్రులు పంపుకొన్నారు. నాలుగవది కమాండరు నానావతియే స్వయంగా పంపుకొన్నారు.

సిరియాలో క్రమంగా ప్రశాంత పరిస్థితి

ఏర్పడుతున్నదని బీరూట్ వార్త

బీరూట్, ఏప్రిల్ 6—సిరియాలో త్వరితగతిని ప్రశాంత పరిస్థితులు ఏర్పడుతున్నవని డమాస్కస్‌నుంచి నిన్న రాత్రి ఇక్కడకు వచ్చిన వార్తలు తెలియజేస్తున్నవి.

సిరియాలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు. సరిహద్దులు ఇంకా మూసివేయబడి వున్నాయి. డమాస్కస్, బీరూట్ పట్టణాలమధ్య తిరిగి టెలిఫోన్ సౌకర్యాలు ప్రారంభమైనవి.

గతమార్చి 28 వ తేదీన సైనిక తిరుగుబాటు జరిగినప్పటినుంచి పరిస్థితులను గురించి చర్చించడానికి సిరియా సైనికాధికారులు మొన్నరాత్రి మంత్రిత్వశాఖల కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సిరియాలో పౌర ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి ఇది తొలిచర్య కాగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

సిరియా పరిస్థితి : కయిరో వాఖ్య

సిరియాలో పరిస్థితి అనిశ్చితంగాను, అయోమయంగాను వుందని కయిరోలోని అధికార వర్గాలకు నిన్న చేరిన వార్తలు తెలియజేస్తున్నవి.

గత సెప్టెంబర్‌లో జరిగిన తిరుగుబాటు సందర్భంలో తొలగింపబడిన కర్నల్ హైదర్ కుజ్బెరీ సిరియాలో అతివాద శక్తులను అరికట్టడానికి సిరియా—జోర్డాన్ సరిహద్దులలో ఒక సైన్యాన్ని కేంద్రీకృతం చేస్తున్నారని కయిరోకు వార్తలు చేరినవి.

సిరియాలోని మితవాదులను బలపరుస్తున్న ఆ సైనికాధికారిని జైలు నుంచి పదిరోజులనాడు విడుదల చేశారు. అతను విడుదల కాగానే జోర్డాన్‌కు తప్పించుకొని పోయి సైన్యాన్ని తయారు చేస్తున్నాడు.

డమాస్కస్ సైనికాధికారులు మజ్బెరీతో కలసి ఉత్తర సిరియాలోని కయిరో అనుకూల వర్గాలపై పోవటానికి సిద్ధం కావచ్చునని కయిరో చేరిన తాజావార్తలవల్ల తెలియవచ్చింది.

భవిష్యత్తులో సిరియాలో ఈజిప్టు సంబంధాలు ఏ విధంగా వుండాలి అనే విషయంపై జనవాక్య సేకరణ జరపడానికి అంగీకరిస్తూ అలెప్పోలోని సైనికాధికారులతో చేసుకున్న ఒడంబడికను రద్దు చేసుకోనిదానికి డమాస్కస్ సైనికాధికారులు యత్నిస్తున్నారని పరిశీలకులు చెబుతున్నారు.

సిరియా సైనిక నాయకత్వాన్ని వివిధ సైనిక దళాలలను విశ్వాసం పొందిన సైనికాధికారులతో పునర్నిర్మించినట్టు డమాస్కస్ రేడియో నిన్న ప్రకటించింది.

ఈ కొత్త నాయకత్వం దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడడానికి, విముక్తి పొందిన అరబ్ దేశాలతో విలీనం కావడానికి కృషి చేస్తుందని కూడా ఆ ప్రకటన తెలియజేసింది. అయితే ఈ కొత్త నాయకత్వం పేర్లనుమాత్రం ప్రకటించలేదు. హోమ్స్‌లో కుదిరిన ఒప్పందంప్రకారం ఈ కొత్త నాయకత్వం ఏర్పడినట్టు తెలియ వచ్చింది.

అలెప్పో పోరాటంలో మరణించిన సైనికాధికారి అంత్యక్రియలు నిన్న డమాస్కస్‌లో జరిగినవి.

బందిపోట్ల దురాగతం

14 మందికి గాయాలు

బరెల్లీ, ఏప్రిల్ 6—బరెల్లీ జిల్లాలోని డిచోరియా పరిసరాలలో ఉన్న కాసిమాన్ అనే గ్రామంలో మొన్న రాత్రి బందిపోట్లముఠా జొరబడి తుపాకులు కాల్చగా 14 మంది గాయపడ్డారు.

ఇక్కడికి అందిన వార్తల ప్రకారం బందిపోట్లు పోలీసు ఆఫీసర్ల వలె నటిస్తూ గ్రామంలో ప్రవేశించి ఆరు ఇళ్ళు దోచుకొన్నారు.

ఇంతలో గ్రామస్తులు పోగై చుట్టుముట్టగా కాల్పులు చేశారు. ఈ గ్రామం బరెల్లీనుంచి నైనిటాల్ పోయే మార్గంలో ఉంది.

పోలీసులు వచ్చేలోపలే బందిపోట్లు పీకటిలో మాయమయ్యారు.

నాలుగు శతాబ్దాలనాటి 9 మందిరాలు

శివాజీతల్లి జన్మస్థలంలో బయల్పడినవట

బొంబాయి, ఏప్రిల్ 6—ఛత్రపతి శివాజీ తల్లి జిజాబాయి జన్మస్థలంగా వున్న విదర్భ ప్రాంతంలోని బుల్ఢానాజిల్లా సింద్‌ఖేడా గ్రామంలో త్రవ్వకాలు జరపగా చెక్కు చెదరకుండావున్నతొమ్మిది మందిరాలు (హాల్స్) కనిపించినవని, అవిసుమారు నాలుగువందల యేళ్ళనాటివని చెబుతున్నారని మహారాష్ట్ర భవనాలశాఖ మంత్రి శ్రీ ఎం. ఎస్. కిన్నంవార్ వెల్లడించారు.

జిజాబాయి స్మారక సమితిఅధ్యక్షుడుగా కూడా వున్న శ్రీ కిన్నంవార్ ఒక్కొక్క మందిరం ముప్పయి అడుగులు పొడవు, పదునాలుగు అడుగులు వెడల్పు వున్నవని, వాటిని ఎక్కువగా రాతిలో నిర్మించారని, అక్కడే మరికొన్ని మందిరాలు కూడా బయల్పడవచ్చునని తెలియజేశారు.

ఈ పురాతన మందిరాలు కనిపించిన స్థలంవద్ద విశాలమైన భవనం వుండేదని, దాని శిథిలాలను త్రవ్వుతూవుండగా ఈ మందిరాలు కనిపించాయని, జిజాబాయి స్మారకార్థం మహిళా వసతి గృహ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతూ వుండగా ఈ శిథిలాలు బయల్పడినవని శ్రీ కిన్నంవార్ చెప్పారు.

మరాఠ్వాడాలోని జల్నానుంచి సుమారు పదిహేను మైళ్ళ దూరంలో సింద్‌ఖేడా వున్నది.

కేరళ ప్రభుత్వ యాజమాన్యంలో వున్న తిరువాన్కూరు ఎరువుల ఫ్యాక్టరీ అధికార్లకు, కార్మిక సంఘానికి మధ్య మూడు సంవత్సరాల కాలానికి కొత్తగా జరిగిన ఒప్పందంమీద ఏప్రిల్ రెండవ తేదీన సంతకాలు జరిగాయి.

నర్సులపని పరిస్థితులు

మెరుగుపరచాలని దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—మన దేశంలో, నర్సుల పని పరిస్థితులను మెరుగుపరచ వలసిన అవసరం గలదని, కేంద్ర మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్, కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘం అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రభృతులు నిన్న ఇక్కడ ప్రసంగిస్తూ చెప్పారు.

నర్సు శిక్షణంలో మొదలియార్ కమిటీ చేసిన సిఫారసులను పరిశీలించడానికి, అంతర్జాతీయ ఆర్థిక సహాయాన్ని పొందగల వివిధ రకాల నర్సింగు కేంద్రాల స్థాపన గురించి పరిశీలించడానికి, వివిధ రాష్ట్రాలలో నర్సువృత్తి నపలంబిస్తున్న వారి ప్రతినిధులలో కూడిన సమావేశం నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడింది.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, మొదలియార్ కమిటీ సిఫారసులను ప్రభుత్వం సత్వరం అమలు జరపాలని, శ్రీలంక గుమాస్తా ఉద్యోగాలను సంపాదించుకొనే అవసరం లేకుండానే నర్సువృత్తిని స్థిరపరచడానికి తగిన కర్తవ్యమైన పద్ధతులను అనుసరించాలని చెప్పారు.

నర్సులపని పరిస్థితులను మెరుగు పరచడంలో కొన్ని చర్యలు గైకొన బడినప్పటికి, తగిన గృహవసతి, వేతనాలలో ఇంక్రిమెంట్లు మొదలయిన విషయాలలో తగిన చర్యలు తీసుకొనవలసి యున్నదని, శ్రీమతి దేశముఖ్ వాక్రుచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 6— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి ఈ నెల ఏడవ తేదీ రాత్రి 11-40 గంటలకు ఇక్కడనుంచి బయలుదేరి విజయవాడ చేరతారు. శ్రీ సంజీవరెడ్డి ఉయ్యూరుకూడ సందర్శించిన పిమ్మట పదవ తేదీ ఉదయం 8-30 గంటలకు హైదరాబాద్ తిరిగి వస్తారు.

ఉగాది పండుగకు

మా కొత్త కానుకలు

నారంగ్, మొగిలి సంపెంగ సెంట్లు

రాజస్థాన్ కెమికల్ వర్క్స్ విజయవాడ-1

శాంతి, సౌఖ్యాభివృద్ధులకు..

శ్రామిక ప్రజల, వివిధ దేశాలకు చెందిన మహాత్తర ధావుకుల మధుర స్వప్నాలను కళ్ళకు కడుతూ, నవ మానవుని సృజనాత్మక కృషి ఫలితంగా ఉదయించ బోతున్న, వర్గ రహిత కమ్యూనిస్టు సమాజ నిర్మాణాన్ని విశదీకరించి చెప్పే, సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ చారిత్రాత్మకమైన 22వ మహాసభ సమగ్ర సాధికార పత్రాల—నూతన ప్రచురణ.

పార్టీకి, ప్రజలకు ఒక నివేదన
సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ ఇరవై రెండవ మహాసభకు, పార్టీ కేంద్ర కమిటీ ఎజెండ ఎస్.ఎస్. కృష్చెవ్ సమర్పించిన నివేదిక ... 0 30 న.పై

సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం 0.40 న.పై

సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం గురించి
ఎస్.ఎస్ కృష్చెవ్ సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ 22వ మహాసభలలో చదివిన నివేదిక ... 0.30 న.పై

ప్రతుల కోసం నేడే మీ పుస్తక ఎజెంటును అడగండి
లేదా ఈ అడ్రసుకు వ్రాయండి :
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ-2.
పీపుల్స్ బుక్ హౌస్, నెహ్రూరోడ్, హైదరాబాదు.





ఈ క్రింది సైజులలో కూడా దొరుకుతాయి • 14" ప్లేటెడ్ మరియు కాంబినేషన్ • 16" రింగ్స్ మరియు పెడెస్టల్ • 16" స్టాండర్డ్ ఓపెన్ మరియు కాంబినేషన్

డిస్ట్రిబ్యూటర్లు: బెల్డే ఇంజనీరింగ్ కంపెనీ,
144, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు. (దక్కన్)

కృష్ణ, గోదావరి జలాల వివాదం

కేంద్రం తీర్పు అవసరం లేకుండానే రాష్ట్రాలు ఒప్పందానికిరాగలవని శ్రీ గుల్హాతీ ఆశాభావం

బొంబాయి, ఏప్రిల్ 4—

కృష్ణ, గోదావరి నదీజలాల కమిషన్ అధ్యక్షుడు శ్రీ ఎన్. డి. గుల్హాతీ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, నదీజలాల సమస్యతో సంబంధమున్న ఆరు రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం తీర్పు చెప్పనవసరం లేకుండా ఒక ఒప్పందం కుదుర్చుకొనగలవని తాను విశ్వసిస్తున్నానని చెప్పారు.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్‌ను సచివాలయంలో మర్యాదగా కలుసుకున్న తరువాత ఆయన విలేకరులతో మాట్లాడుతూపై విధంగా అన్నారు. ఆయన వెంట కమిషన్ సభ్యులలో ఒకరైన శ్రీ డి. డి. జయనీ వున్నారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ కమిషన్ ముఖ్యమైన పని ఇప్పుడేవుందని ఆరు రాష్ట్రాల సాంకేతికాధికారులు ఉదకమండలంలో ఈ నెల 16 వ తేదీన సంయుక్త సమావేశం జరిపిన తరువాత కమిషన్ తన నివేదికను తయారు చేయడం ప్రారంభిస్తుందని తెలియజేశారు.

కమిషన్ తన పనిని జులై నెలాఖరుకు పూర్తి చేస్తుందని ఆయన అన్నారు.

రాష్ట్రాలమధ్య ఒప్పందం కుదరగలదన్న నమ్మకం దేనివల్ల కలిగిందని ప్రశ్నించగా, ఒప్పందం కుదరడానికి అటంకమైన విషయమేదీ తనకు కనపడలేదని శ్రీ గుల్హాతీ సమాధానమిచ్చారు.

అవసరమైన వివరాలన్నింటినీ సేకరించలేక పోయినందున కమిషన్ పని 1961 వ సంవత్సరం నవంబర్ తరువాత పొడిగించవలసి వచ్చిందని ఆయన మరొక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

1961 వ సంవత్సరం నవంబర్ లోపుగా పని పూర్తిచేయాలని కమిషన్ మొదట్లో నిర్ణయించుకొంది.

ఆంధ్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్ మహారాష్ట్రలలోని అనేక ప్రాంతాలను సందర్శించిన విమృత శ్రీయుతులు గుల్హాతీ, జయనీలు నేటి రాత్రి ఢిల్లీ తిరిగి వెడుతున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 4—గుల్హాతీ కమిషన్‌తో తుదిసారి సమావేశం కానున్న ఆరురాష్ట్రాల ప్రతినిధుల పరిశీలన నిమిత్తం శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఏడు అంశాలు గల సూచన చేశారు.

కృష్ణ, గోదావరి నదీజలాలను సాధ్యమైనంతవరకు వినియోగించుకోనే సమస్య ఒక రాష్ట్రానికి చెందినది కాదని అది జాతీయ సమస్య అని ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఉద్ఘాటించారు.

రాష్ట్రాల ప్రతినిధుల పరిశీలనకై ఆయన చేసిన సూచనలలో మరొకటి, రెండు ప్రణాళికలు అమలు జరిపిన తరువాత కూడా ఇండియాలో ఆహార ధాన్యాలకొరత, ముఖ్యంగా ధాన్యం కొరత వున్నందున త్వరితంగా, అధికంగా ధాన్యం పండించడానికి అవసరమైన మార్గాన్ని ప్రాంతీయ అభిమానాలకు తావు ఇవ్వకుండా అనుసరించాలన్నది.

ఆహారధాన్యాలను తక్కువ ఖర్చుతో ఉత్పత్తిచేసే పథకాలనే ఆమోదించాలని ఆయన అన్నారు.

ప్లానింగ్ కమిషన్ వివిధ పక్షాల అభిప్రాయాలను విన్న తరువాతనే కృష్ణ, గోదావరి నదీజలాల పంపిణీపై 1951 తీర్పు ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ప్లానింగ్ కమిషన్ మధ్యవర్తిగా లేనందున, వివాద విషయాలపై ఇందులో సంబంధమున్న రాష్ట్రాల ధృవీకరణను మాత్రమే అది కోరింది. అంగీకారం కుదిరిన దానిని అమలు జరపడం నాగరిక పద్ధతని శ్రీ విశ్వనాథం ఉద్ఘాటించారు.

మాజీ హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు, ఆ తరువాత ఆంధ్ర ప్రభుత్వాలు అనుకున్నదాని ప్రకారం నాగార్జునసాగర్ పథకం యదార్థంగా మంజూరు కాలేదని, ఒక్క మొదటి దశ మాత్రమే మంజూరైనదన్న గుల్హాతీకి మిషన్ వాదన తప్పుడు వాదన అని ఆయన విమర్శించారు.

ఒక పథకానికి మిగిలిన దశలు లేనిదే మొదటిదశ వుండదని ఆయన అన్నారు.

ఈసందర్భంలో ప్లానింగ్ కమిషన్ వ్రాసిన దానినిబట్టి మంజూరైనది నాగార్జునసాగర్ పథకమని, రెండవ ప్రణాళికలో చేర్చింది మొదటి దశ అని స్పష్టపడుతున్నదని శ్రీ విశ్వనాథం ఉద్ఘాటించారు.

తాము ధాన్యం, బియ్యంకోసం లెఖ చేయటంలేదని, తమ మిల్లులకు కావలసిన ప్రతిక్షోసమే ఈ నదీజలాలను కోరుతున్నామని, పారిశ్రామికాభివృద్ధివల్ల లభ్యమయ్యే డబ్బుతో ధాన్యం మరొక చోటనుంచి కొనుక్కుంటామని మహారాష్ట్ర ప్రభుత్వం వాదిస్తున్నదని ఆయన పేర్కొంటూ, ప్రపంచంలో ధాన్యం మిగులుగా లేదన్న విషయాన్ని గుర్తించాలని హెచ్చరించారు.

ఇండియా తనకు కావలసిన ధాన్యాన్ని పండించుకోవాలని లేని పక్షంలో నాశనం కాగలదని, అది ఉత్పత్తి చేయదలచుకొన్నదానిని సాధ్యమైనంత త్వరితంగా ను, తవగ్గాను పండించుకోవాలని, అట్లా జరిగినప్పుడే పరిశ్రమలు, పారిశ్రామిక జనాభా బాగా జీవించగలుగుతాయని శ్రీ విశ్వనాథం ఉద్ఘాటించారు.

తొమ్మిదవతేదీన వుయ్యూరుకు ముఖ్యమంత్రి రాక

ఘనస్వాగతానికి ఏర్పాట్లు

వుయ్యూరు, ఏప్రిల్ 4—ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ ఎన్. ఆర్. వై. శివరామప్రసాద్, మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావులు ఈ నెల తొమ్మిదవ తేదీన వుయ్యూరు రానున్న సందర్భంలో వారికి ఘనస్వాగత మిచ్చే నిమిత్తం ఈ నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు నేడు శ్రీ కొకాని వెంకటరత్నం అధ్యక్షతను సమావేశమై ఒక అహ్వానసంఘాన్ని ఏర్పాటు చేశారు.

విజయవాడ ఉపఎన్నిక

కాంగ్రెస్‌ను గెలిపించాలని వర్తక సంఘాల తీర్మానాలు

విజయవాడ, ఏప్రిల్ 4— విజయవాడ గ్రెయిన్ మర్చంట్సు అసోసియేషన్‌వారు నేడు సమావేశమై ఇక్కడ దక్షిణ నియోజక వర్గంనుంచి రాష్ట్ర అసెంబ్లీకి జరుగనున్న ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ టి. వి. ఎస్. చలపతిరావును బలపరచ వలెనని తీర్మానించారు.

విజయవాడ ఇనుము వర్తక సంఘంవారు, తవుడు మొదలైన వ్యాపారస్తుల సంఘంవారు కూడా నేడు సమావేశమై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ చలపతిరావుగారిని బలపరచ వలెనని తీర్మానించారు.

హిందూస్తాన్ కేబుల్స్ ఫ్యాక్టరీ

గత సంవత్సరంలో గణనీయమైన అభివృద్ధి

కలకత్తా, ఏప్రిల్ 4—పశ్చిమ బెంగాల్‌లోని రూప్‌నారాయణ్‌పూర్‌లో ప్రభుత్వ యాజమాన్యాన నడుస్తున్న హిందూస్తాన్ కేబుల్స్ ఫ్యాక్టరీ 1961-62 వ ఆర్థిక సంవత్సరంలో చెప్పుకో తగినంత ఉత్పత్తి అభివృద్ధి సాధించింది.

అధికార ప్రకటన ప్రకారం ఈ ఫ్యాక్టరీ 1960-61 లో 1077 మైళ్ళ పొడవుగల డ్రైకోర్ కేబుల్స్ తయారు చేయగా 1961-62 లో 165 లక్షలు ఖర్చు చేసే 1180 మైళ్ళ పొడవుగల కేబుల్స్ తయారు చేసింది. ఇప్పుడు ఈ ఫ్యాక్టరీ సంవత్సరానికి 2000 మైళ్ళకు సరిపడే కేబుల్స్ తయారు చేయడానికి కావలసిన ప్రణాళికలు తయారు చేస్తున్నారు.

1961-62 లో ఈ ఫ్యాక్టరీ 140 మైళ్ళ పొడవుగల లార్జిట్యూబ్ కోయాక్షియల్ కేబుల్స్ ఉత్పత్తి చేసింది.

కొత్త ఆర్థిక సంవత్సరంలో 1600 మైళ్ళ డ్రైకోర్ కేబుల్స్, 600 మైళ్ళకో అక్షియల్ కేబుల్స్ ఉత్పత్తి చేస్తుందని అంచనా వేశారు.

డాక్టర్ కట్జూ

రాష్ట్ర అసెంబ్లీకి మళ్ళీ పోటీ చేయడానికి నిర్ణయం

భోపాల్, ఏప్రిల్ 4— మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కైలాసనాథ్ కట్జూ రాష్ట్ర అసెంబ్లీకి మళ్ళీ పోటీ చేస్తున్నారు.

రాజ్‌ఘర్ జిల్లాలోని ఆర్‌పింగ్ ఘర్ నియోజకవర్గం ఉపఎన్నికలో పోటీ చేయడానికి ఆయన నిర్ణయించారు.

డాక్టర్ కట్జూ నామినేషన్ పత్రాలను రాజఘర్‌లో ఆయన కుమారుడు దాఖలు చేశారు. నామినేషన్‌ల దాఖలుకు నేడు కడపటిరోజు.

కార్మికులు సమర్థవంతంగా పని చేయడానికి వారి కష్టాలను కోరికలను సానుభూతితో పరిష్కరించాలని భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, అస్సాం శాఖ అధ్యక్షుడు శ్రీ బి. సి. భగవతి (యం. పి) ప్రభుత్వానికి, ప్రయివేటు సంస్థల యజమానులకు విజ్ఞప్తి చేశారు.

గోవా, డయ్యూ, డామన్ నివాసులకు ఇండియా పౌరసత్వం

ఇచ్చినట్టు అధికార ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—గోవా, డయ్యూ, డామన్‌లలోను, దాద్రా, నగర్ హవేలీలలోను జన్మించిన లేదా నివాసం ఏర్పరచుకొన్నవారికి ఇండియా పౌరసత్వం ఇచ్చారు.

గోవా, డయ్యూ, డామన్‌లలో 1961 వ సంవత్సరం డిసెంబర్ 20 వ తేదీలోపుగా జన్మించిన వ్యక్తి లేదా ఆ వ్యక్తి తల్లి దండ్రులలో లేదా తాత ముత్తాతలలో ఎవరైనాగాని జన్మించివున్న ఆ వ్యక్తి ఆ రోజునుంచి ఇండియా పౌరుడుగానే జన్మ అవుతారని నేడు విడుదలైన అధికార ప్రకటనలో తెలియజేశారు.

1961 డిసెంబర్ 20 వ తేదీ లోపుగా తనకున్న పౌరసత్వాన్నిగాని, లేదా జాతీయతనుగాని మార్చుకోదలచుకొనని వ్యక్తి పౌరసత్వంకు సంబంధించిన ఉత్తర్వు జారీ అయిన నెలరోజుల లోపుగా వ్రాతపూర్వకంగా ఆ విధంగా ప్రకటిస్తే అతనికి ఇండియా పౌరసత్వం వర్తించదు.

పాకిస్తాన్ డిప్యూటీ హై కమిషనర్

పశ్చిమబెంగాల్ జిల్లాలో పర్యటనకు ప్రభుత్వం అనుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4 — ఇండియాలోని పాకిస్తాన్ డిప్యూటీ హై కమిషనర్ మాల్దా జిల్లాలో పర్యటించడానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందని ఇండియా ప్రభుత్వం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని కోరినట్టు అధికార వర్గాలద్వారా నేడు తెలియ వచ్చింది.

మాల్దా జిల్లాలో పర్యటించడానికి తన డిప్యూటీ హైకమిషన్‌కు అనుమతి ఇవ్వవలసిందిగా పాకిస్తాన్ రాయబార కార్యాలయం కోరినందున ప్రభుత్వం ఈ చర్య తీసుకుంది.

పిడుగుపాటుకు ఒక వ్యక్తి మరణం

కొట్టాయంలో దుస్సంఘటన

కొట్టాయమ్, ఏప్రిల్ 4— నిన్న సాయంకాలం యిక్కడ పెద్ద పిడుగుపడి, ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. ఆరుగురు స్త్రీలు ముగ్గురు పిల్లలు గాయపడ్డారు. గాయపడినవారిని జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉందంటున్నారు. పట్టణం వెలుపల కూడా తగిలింది.

పెద్దవానల మూలంగా నిర్మాణంలోవున్న భవన భాగమొకటి కూలిపోగా ముగ్గురికి గాయాలు తగిలాయి. వారిని కూడా ఆసుపత్రిలో చేర్చారు. పిడుగులతో, వర్షంతో కూడిన పెనుగాలి వేగానికి పట్టణంలోను, పట్టణం వెలుపల చెట్లు కూలిపోయాయి, విద్యుత్‌తీగలు, టెలిపోను, టెలిగ్రాఫ్‌తీగలు తెగిపోయాయి. పట్టణంలో కొన్ని భాగాలు, చుట్టుప్రక్కల కొన్ని గ్రామాలలో అంతా చీకటిమయమైపోయింది. చాలా యిండ్లు కూలిపోయాయి.

కొన్నిచోట్ల పడగళ్ళు కూడా పడ్డాయి.

బరన్‌పూర్ కర్మాగారంలో ఇనుము, ఉక్కు ఉత్పత్తి పెరుగుదల

కలకత్తా, ఏప్రిల్ 4—బరన్‌పూర్ వర్క్సులో భారత ఇనుము, ఉక్కు కంపెనీ మార్చి నెలలో ముడి ఇనుము, ఉక్కు పోతకడ్డీల ఉత్పత్తికి కొత్త రికార్డు స్థాపించిందని కంపెనీ ఏజంట్లు నిన్న ప్రకటించారు.

ఫిబ్రవరి నెలలో 79 258 మెట్రిక్ టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి జరుగగా మార్చినెలలో సుమారు 1,13,176 మెట్రిక్ టన్నుల మొత్తం జరిగింది.

అలాగే ఫిబ్రవరి నెలలో 75,949 మెట్రిక్ టన్నుల ఉక్కు పోతకడ్డీల ఉత్పత్తి జరిగితే మార్చినెలలో 88,241 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగింది. వెంటనే అమ్మదగిన ఉక్కు ఉత్పత్తి ఫిబ్రవరిలో 53,600 మెట్రిక్ టన్నులు అయితే మార్చినెలలో 86,294 మెట్రిక్ టన్ను లయింది.

ఫిబ్రవరి నెలలో సరుకు 56,159 మెట్రిక్ టన్నులు మాత్రమే విడుదలయితే మార్చినెలలో 93,312 మెట్రిక్ టన్నులు విడుద లయింది.



మొన్న ఏలూరులో "ధూమకేతు" అనే నాటకాన్ని ప్రదర్శించిన మధ్యప్రదేశ్ కళాకారులు జిల్లా కలెక్టర్ సర్దార్ ఖాన్‌తో కలసి తీయించుకున్న ఫొటో

దేశంలో ప్రతి పౌరునికి కనీసపు ఆదాయం

లభింప జేయడానికి గడువు నిర్ణయించాలని ప్రణాళికలపై ఢిల్లీలో జరిగిన గోష్ఠి సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

దేశంలోని ప్రతిపౌరునికి కనీసపు ఆదాయం లభించగలదని హామీ వుండాలని ఈ లక్ష్యసాధనకు ఒక గడువు నిర్ణయించాలని ప్రణాళికలు, వాటి అనుబంధ సమస్యలపై ఏర్పాటైన గోష్ఠి సూచించింది

ఇక్కడ నాలుగు రోజులపాటు జరిగిన గోష్ఠి నేడు ఆఖరైంది.

గోష్ఠి చేసిన నిర్ణయాలను భాదీ, గ్రామోద్యోగ కమిషన్ అధ్యక్షుడు శ్రీ వి. ఎల్ మెహతా పత్రికలవారికి వివరించారు.

కనీసపు వేతనంగా నిర్ణయించడానికి ఒక మొత్తాన్ని, ఈ నిర్ణయం అమలు జరపడానికి ఒక తేదీని నిపార్సు చేసేనిమిత్తం తొమ్మిదిమంది సభ్యులతో ఒక ఉప సంఘాన్ని గోష్ఠినియమించిందనిశ్రీ మెహతా వెల్లడించారు.

ఈ ఉపసంఘం తన నివేదికను వచ్చే సెప్టెంబరునాటికి అందజేస్తుంది.

ప్రణాళికలపై జరిగిన గోష్ఠిలో పాల్గొన్నవారిలో శ్రీ యుతులు జి. యల్. నందా, మనూభాయిషా, యు. యన్. దేబర్, జయప్రకాశ్ నారాయణ్, అతుల్‌బిహారీ వాజ్‌పాయ్, సి. డి. దేశముఖ్, ఎమ్. ఆర్. మసాని అశోక్ మెహతా, శ్రీమన్నారాయణ్ ప్రభృతులు వున్నారు.

దేశ ఆర్థికాభివృద్ధిని త్వరితం చేయడానికి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరమని అంగీకరిస్తూ, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలకు అనుగుణ్యంగా ఈ అభివృద్ధి జరగాలని గోష్ఠి అభిప్రాయం వెలిబుచ్చింది.

దేశ సాంప్రదాయాలు, వైఖరులలో ప్రతిఫలించే మానవ, ఆధ్యాత్మిక విలువలను అలక్ష్యం చేయకూడదని గోష్ఠిలో పాల్గొన్నవారు ఉద్ఘాటించారు.

ఈ గోష్ఠిని గాంధితత్వ పరిశోధనాసంస్థ, గోఖలే రాజకీయ, ఆర్థికసంస్థ, ఆర్థికాభివృద్ధి సంస్థ, ఇండియా గణాంకసంస్థ, ఢిల్లీ స్కూల్ ఆఫ్ ఎకనామిక్సులు సంయుక్తంగా ఏర్పాటు చేశాయి.

గుజరాత్ అసెంబ్లీ బై-ఎలెక్షన్

భుజ్, ఏప్రిల్ 6 — గుజరాత్ మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ ప్రేమ్‌జీ భవాన్‌జీ ధర్మార్థ్, స్వతంత్ర పార్టీ అభ్యర్థి శ్రీ కొకారికి మధ్య మాండ్వీ అసెంబ్లీ ఉపఎన్నికలో ముఖాముఖి పోటీ జరుగుతున్నది.

ఏప్రిల్ 26వ తేదీన పోలింగ్, నిన్నటితో నామినేషన్‌ల ఉప సంహరణ గడువు పూర్తి అయింది.

గత మార్చి 31 వ తేదీ నుంచి ఉద్యోగుల ప్రభుత్వ భీమావథకాన్ని సుప్రీం రాష్ట్రంలోని కుంభకోణం ప్రాంతానికి విస్తృత పరచినట్టు ఒక అధికార ప్రకటన తెలుపు తున్నది.

ఉత్తమచిత్రాలకు బహుమతులు

"భార్యాభర్తలు"కు రజత పతకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—1961 వ సంవత్సరం ఉత్తమ చిత్రాలు ఎన్నికకు ఏర్పాటైన కేంద్ర సంఘం "భగిని నివేదిత" (బెంగాలీ) చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా ఎన్నికచేసింది.

ఈ చిత్రానికి రాష్ట్రపతి బంగారుపతకం లభించింది. చిత్ర నిర్మాతకు 20 వేల దర్శకునకు 5 వేలు బహుమతి లభిస్తుంది.

ద్వితీయ ఉత్తమ చిత్రంగా తమిళచిత్రం "పావమన్నిప్పు"ను ఎన్నిక చేశారు.

తెలుగులో ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారు నిర్మించిన "భార్యాభర్తలు" చిత్రానికి రజత పతకం లభించింది.

హైదరాబాద్‌లో "గాంధి స్టడీ సర్కిల్" ఏర్పాటు

హైదరాబాద్, ఏప్రిల్ 6—నిన్న ఇక్కడ "గాంధి స్టడీ సర్కిల్" అనే పేరుతో ఒక కొత్త సంస్థ అవతరించింది.

గాంధీయ సాహిత్యాన్ని సాకల్యంగా పరిశోధించి, నిజమైన సంక్షేమ సమాజ సంస్థాపనకు ఆచరించదగు మార్గాలను రూపొందించడం ఈ కొత్త సంస్థ ప్రధాన లక్ష్యం.

పదునెనిమిది యేళ్ళకు పైన వయస్సుగల ప్రతివ్యక్తి ఈ సంస్థలో సభ్యుడుగా చేరవచ్చు.

గాంధి స్మారక నిధికి చెందిన గాంధితత్వ ప్రచార కేంద్రంవారు ఈ స్టడీ సర్కిల్‌కు కావలసిన సాహిత్యాన్ని, ఇతర సాధన సంపత్తిని సమకూర్చుతారు.

బుచ్చిరెడ్డిపాలెం బ్లాకు ప్రారంభోత్సవం

బుచ్చిరెడ్డిపాలెం, ఏప్రిల్ 6— బుచ్చిరెడ్డిపాలెంలో ప్రాథమిక దశకు చెందిన బ్లాకును నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ మజ్రుల్‌హక్ మార్చి 29వ తేదీన ప్రారంభోత్సవంచేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు అధ్యక్షత వహించారు. జిలా కలెక్టరు బుచ్చిరెడ్డిపాలెం ప్రాథమికదశ బ్లాకునిర్మాణ కార్యకలాపాలు, ఆశయాలను గురించి ప్రసంగించారు.

అనంతరం పలువురు ప్రముఖులు పంచాయతీ రాజస్థాపన-దాని ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. బ్లాకుడవలప్‌మెంటు ఆఫీసరు బుచ్చిరెడ్డిపాలెం బ్లాకుకార్యకలాపాలను గురించి వివరించి వందన సమర్పణ చేశారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగినవి.

నల్గొండ జిల్లాలో ఆదర్శగ్రామంగా తంగేడుపల్లి ఎన్నిక

నల్గొండ, ఏప్రిల్ 6—

నల్గొండ జిల్లా చౌటుప్పల్ పంచాయతీ సమితిలోని తంగేడుపల్లి గ్రామం 1961-62 వ సంవత్సరంలో జిల్లా మొత్తంమీద "ఆదర్శగ్రామం" గా నిర్ణయించబడింది.

ఈ క్రింది పేర్కొన్న కారణాలవల్ల దానిని 'ఆదర్శ గ్రామం'గా ఎన్నిక చేశారు:

ఆహార ధాన్యాల ఉత్పత్తిని నూటికి 15 వంతులు పెంచారు. నాలుగు కోళ్ల పెంపకం కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాఠశాలలకు హాజరవుతున్న పిల్లల సంఖ్య గణనీయంగా పెరిగింది. 1961-62 వ సంవత్సరంలో సహకార పరపతి సంఘం రైతులకు 32 వందల రూపాయలుహాదా సహాయం చేసింది. గ్రామ పంచాయతీబోర్డు వ్యవసాయం, గ్రామారోగ్యం, పన్నుల వసూలు మొదలైన కార్యక్రమాలు నిర్వహించడానికి ఉప సంఘాలను ఏర్పాటు చేసి పటిష్టంగా పని చేసింది.

ఈ గ్రామంలో 160 ఎకరాలలో మేలు రకం విత్తనాలు వేశారు. ఇది ఈ గ్రామంలో సాగులోవున్న మొత్తం భూమిలో నూటికి 60 వంతులు.

ఈ గ్రామంలో రైతులు ఎక్కువగా ఎరువులు వినియోగించారని, 1961-62 వ సంవత్సరంలో 430 టన్నుల ఎరువును వీరు వినియోగించారని జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ చెప్పారు.

ఈ గ్రామంలో 40 ఇనుప నాగళ్ళు వున్నవి. 1961-62 వ సంవత్సరంలో ఈ గ్రామంలోని రైతులు అదనంగా 20 ఎకరాలు సాగుచేశారు.

ఈగ్రామంలోవున్న కుటుంబాలలో నాలుగవ వంతు గ్రామ సహకార సంఘం సభ్యులు, గ్రామంలోని కుటుంబాలన్నింటినీ సహకార సంఘాలలో చేర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

పంచాయతీ రాజ్యం ప్రవేశ పెట్టనప్పటి నుంచి ఈ గ్రామప్రజల దృక్పథంలో గొప్ప మార్పు వచ్చిందని, అన్ని అభివృద్ధి కార్యక్రమాలలోను వారు మంచి శ్రద్ధ తీసుకొంటున్నారని జిల్లా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం హెచ్చింపు

బహుశా వచ్చే వారంలో తుది నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4—

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరవుభత్యం హెచ్చించే విషయమై త్వరలో ఒక నిర్ణయం జరుగనున్నట్టు తెలుస్తున్నది.

జీవన వ్యయం పెరిగిన కారణంగా నెలకు మూడువందల రూపాయలవరకు జీతం తెచ్చుకునే కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అదనంగా నెలకు ఏడున్నర రూపాయల కరువు భత్యం లభించగలదని విశ్వసనీయంగా తెలియవచ్చింది.

నెలకు మూడు వందల రూపాయలకు, నాలుగు వందల రూపాయలకు మధ్య జీతం తెచ్చుకొనేవారికి ఈ కరవుభత్యం పది రూపాయలు వుంటుంది.

ఇప్పుడు నెలకు మూడువందలకు పైగా జీతంచేస్తే కేంద్రప్రభుత్వోద్యోగులకు కరవు భత్యంలేదు. 150 రూపాయలవరకు వచ్చేవారికి నెలకు పదిరూపాయలు, 150 నుంచి 300 రూపాయలవరకు జీతం గల వారికి 20 రూపాయలు ఇప్పుడు కరువుభత్యంగా ముడుతున్నది.

ఈ కరువు భత్యం హెచ్చింపువల్ల ప్రభుత్వానికి సాలీనా అదనంగా పదికోట్ల రూపాయలు ఖర్చు కాగలదు.

ఎక్కువ జీతాల వచ్చే కేంద్రప్రభుత్వోద్యోగుల కరువుభత్యం హెచ్చించే విషయమై గత వారంలోనే మంత్రి వర్గం నిర్ణయం తీసుకొనవలసి వున్నది

కాని ప్రధాని నెహ్రూ అనారోగ్యం కారణంగా ఇది తేలలేదు. శ్రీ నెహ్రూ ఇప్పటి విధంగానే త్వరలో పూర్తిగా కోలుకొన్నట్లయితే వచ్చే వారంలో ఈ విషయమై నిర్ణయం జరుగవచ్చునని భావిస్తున్నారు.

బహుశా కొత్త ప్రభుత్వంచేసే మొదటి నిర్ణయం ఇదేకావచ్చు.

"కన్యాశుల్కం" నాటకం పోటీలు

నవంబర్ నెలలో జరుగగలవని ప్రకటన

విజయనగరం, ఏప్రిల్ 6— రాఘవ నాటకోత్సవ సంఘం కార్యదర్శి ఈ క్రింది విధంగా ప్రకటిస్తున్నారు.

"రాష్ట్ర మంతటా 1962 సెప్టెంబర్ నుంచి 1963 ఆగస్టు నెల వరకు జరిగే గురజాడ శతవార్షికోత్సవాల సందర్భంగా "కన్యాశుల్కం" నాటక పోటీలను నిర్వహించ వలసిందిగా గురజాడ శత వార్షిక సంఘం మీకు సూచించింది. ఈ పోటీలలో ప్రథమ బహుమతికి సంఘం రెండువేల రూపాయలు కూడా మంజూరు చేసింది

ఈ కన్యాశుల్కం నాటక పోటీలను నవంబర్ ఆఖరు వారానికి వాయిదా వేయాలని నిశ్చయింపబడింది.

కాని రాఘవ నాటకోత్సవాలు మాత్రం మే 16 వ తేదీ నుంచి అయిదు రోజులపాటు జరుగుతాయి.

ఉత్తమ పంచాయతీగా మోటూరు ఎన్నిక

బ్లాకుస్థాయిలో 24 గ్రామాలకు బహుమతులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఏప్రిల్ 6 — కృష్ణాజిల్లాలోని ఉత్తమ పంచాయతీ గ్రామాలను, జిల్లాస్థాయిలో ఉత్తమ ఆదర్శ గ్రామాన్ని ఎన్నుకొనే నిమిత్తం జిల్లాపరిషత్తు కార్యాలయంలో కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ యన్. ఎ. కరీం అధ్యక్షతను మార్చి 26 వ తేదీన కృష్ణాజిల్లా సెలెక్షన్ కమిటీ సమావేశమై కృష్ణాజిల్లాలో ఉత్తమ ఆదర్శ పంచాయతీగా మోటూరు గ్రామాన్ని ఎన్నికచేసి అయిదువేల రూపాయల నగదును బహూకరించింది.

జిల్లాలోవున్న 24 బ్లాకులలో కూడా బ్లాకుస్థాయిన ఉత్తమ పంచాయతీ గ్రామాలను ఎన్నుకొని ఒక్కొక్కి పంచాయతీ గ్రామానికి వెయ్యిరూపాయలు బహూకరించారు ఈ బహూకరించిన మొత్తాలను పంచాయతీ రాజ్యకమిషనరు నుంచి కృష్ణాజిల్లా పరిషత్తు పొందింది.

శ్రీ యన్ వి. ఆర్. జి. నరశింహారావు గారి అధ్యక్షతను ప్రత్యేక జిల్లాకమిటి సమావేశమై జిల్లాస్థాయిలో ఉత్తమ గ్రామసహాయకుడుగా తిరువూరుబ్లాకులో చింతలపాడుకు చెందిన శ్రీ కారుమంచి పుల్లయ్యగారిని ఎన్నుకున్నారు. భారత దర్శన పర్యటన నిమిత్తం రు 250 లు, రజితపతకం, యోగ్యతాపత్రం బహూకరించారు. బ్లాకుస్థాయిలో మరి 11 మందికి యోగ్యతాపత్రాలు బహూకరించారు,

"స్వతంత్రపార్టీ పెట్టుబడిదారుల సంస్థ"

శ్రీ ఎ. కె. గోపాలన్ విమర్శ

వెల్లూర్, ఏప్రిల్ 6—"స్వతంత్రపార్టీ పెట్టుబడిదారుల, భూస్వాముల సంస్థ" అని కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ నిన్న ఇక్కడ వర్ణించారు.

సోషలిజంపట్ల విశ్వాసంవున్న పార్టీ ఏదీ స్వతంత్రపార్టీలో పొత్తు పెట్టుకొనదని ఆయన ఉద్ఘాటించారు.

జనరల్ ఎన్నికలు ముగిసిన తర్వాత రాలిసారిగా ఆయన ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ స్వతంత్రపార్టీ కాంగ్రెస్‌నేగాక సోషలిస్టు సిద్ధాంతాలనుకూడా వ్యతిరేకిస్తున్నదని అన్నారు.

దేశంలో ప్రభుత్వ రంగం బలపడవలెనని కమ్యూనిస్టు పార్టీ వాంఛిస్తున్నదని, దాని కోసం కృషిచేస్తుందని శ్రీ గోపాలన్ ఉద్ఘాటించారు.

అయితే అదే సమయంలో కమ్యూనిస్టు పార్టీ అవిశ్రాంతిని, ఆశ్రిత పక్షపాతాన్ని వ్యతిరేకిస్తుందని ఆయన చెప్పారు. దేశంలో పెద్ద పరిశ్రమలను జాతీయం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ కృషిచేస్తుందని ఆయన అన్నారు.

దేశంలో ఆర్థిక వ్యవస్థ అన్ని ప్రాంతాలలోను సమానంగా అభివృద్ధి చెందిందు లేదని ఆయన విమర్శించారు.

దేశంలో నూటికి 81 వంతుల మందిని రక్షరాస్యులని, వీరికి ప్రజాస్వామ్య సిద్ధాంతాలను, ఉత్తమ పరిపాలన అవసరతను గురించి బోధించాలని ఆయన అన్నారు.

"భూగోళశాస్త్రాన్ని విడిగా బోధించాలి"

ప్రపంచ విజ్ఞాన సమితి గోష్ఠిలో సిఫార్సు

మద్రాసు, ఏప్రిల్ 4—ఆసియాలోని అన్ని మాధ్యమిక పాఠశాలలలోను భూగోళ శాస్త్రాన్ని చరిత్రవంటి విషయాలతోకలిపి చెప్పేబదులు విడిగా బోధించాలని వాంకూవర్‌లో భూగోళ శాస్త్ర బోధనావిషయాలపై జరిగిన గోష్ఠి నిర్ణయించింది. ఈ గోష్ఠిని ప్రపంచ విజ్ఞాన సమితి నిర్వహించింది.

మద్రాసు క్వీన్ మేరీస్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఇరావతి ఏడు రోజులుగా జరిగిన ఈ సమావేశంలో పాల్గొని తిరిగి నిన్న మద్రాసు చేరుకొన్నారు.

విమానాశ్రయంలో ఆమె పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ఆసియాలోని అనేక దేశాల స్కూళ్ళలో భూగోళ శాస్త్రాన్ని సరిగ్గా బోధించడానికి అవకాశ

విశాఖపట్నం జిల్లా కణితి పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ ఎస్. జె. జె రాజు

తాటిపర్తి చేనేత సహకార సంఘం

పిఠాపురంలో బ్రాంచికి ప్రారంభోత్సవం

పిఠాపురం, ఏప్రిల్ 6— తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంలో తాటిపర్తి చేనేత సహకారస.ఘం వారి అమ్మకం డిపోకు సహకార సంఘాల డాయింట్ రిజిస్ట్రార్ శ్రీ కె. సూర్యనారాయణ గత నెల 30వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఈ సంఘ కార్యదర్శి శ్రీ వి. సూర్యనారాయణ అతిథులకు స్వాగతం పలికారు.

శ్రీ కె. సూర్యనారాయణ ఈ సందర్భంలో మాట్లాడుతూ, చేనేత సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చేయడానికై తూర్పుగోదావరిజిల్లాలో ఇటీవల ప్రవేశపెట్టిన ప్రయోగాత్మక పథకాన్ని చేనేత కార్మికులు ఉపయోగించుకోవాలని ఉద్బోధించారు. ఈ పథకం కింద విడిగా చేనేత వృత్తుల నాశరించేవారు, సహకార సంఘాలుగా ఏర్పడినచో, సహకార పరిపాలన ఏర్పాటు చేసికొనడానికి ఋణసౌకర్యం కలిగిస్తారని, వారికి పూర్తి పని చూపబడుతుందని, మంచి వేతనాలు నిర్ణయించబడతాయని ఆయన వివరించారు.

తాటిపర్తి సహకార సంఘం, ఉప్పాడ, గొల్లప్రోలు మున్నగు సహకార సంఘాలు ఈ పథకం వల్ల ఎంతో అభివృద్ధిగాంచినవని ఆయన చెప్పారు.

తాటిపర్తి చేనేత సహకార సంఘం అధ్యక్షుని వందన సమర్పణతో సభ ముగిసింది.

కాకినాడ రోటరీక్లబ్ సమావేశం

రోటరీ గవర్నర్ రాక సందర్భంలో

కాకినాడ, ఏప్రిల్ 6— రోటరీ జిల్లా 315 గవర్నర్ శ్రీ ఇ. డి. ఛినాయ్ మార్చి 31 వ తేదీన ప్రప్రథమంగా కాకినాడ రోటరీక్లబ్‌ను అధికారయుతంగా దర్శించారు.

క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఆయనకు స్వాగతమిచ్చారు.

క్లబ్ కార్యకలాపాలను గురించి గవర్నర్ వారితో సంభాషణలు జరిపారు.

తర్వాత రోటరీ గవర్నర్ క్లబ్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ, రోటరీ ఆశయాలను అమలు జరుపుతామని సభ్యులకు వివరించారు.

తర్వాత రాత్రికి జరిగిన డిన్నర్ సమావేశంలో రోటరీ గవర్నర్ ప్రసంగించారు.

క్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ కె. చంద్రరావు కొత్త సభ్యులను గవర్నర్‌ను పరిచయం చేశారు.

కార్యదర్శి వందన సమర్పణ చేశారు. తర్వాత గవర్నర్ ఏలూరు వెళ్ళారు.

విజయవాడలో ఉగాది సాహిత్య కార్యక్రమం

విజయవాడ, ఏప్రిల్ 6—

స్థానిక దివ్యజ్ఞాన సమాజ మందిరంలో శ్రీ నవ్యభారతి యువరచయితల సంఘంచే గతరాత్రి ఉగాది సాహిత్య గోష్ఠి ఏర్పాటు చేయబడింది. నగరంలోని పలువురు సాహిత్యాభిమానులు, కవులు రచయితలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ అమంచర్ల గోపాలరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ అడ్డుమిలి పూర్ణచంద్రరావు స్వాగతంచెప్పి, కవులను పరిచయం చేశారు.

శ్రీ కవులూరి వెంకటేశ్వరరావు, శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్యగారలు తమ కథలను చదివి వినిపించారు. శ్రీమతి తెన్నేటి హేమలత, శ్రీయుతులు గొర్రెపాటి వెంకట సుబ్బయ్య, వేదాంత కవి గారలు ఉపన్యసించారు.

కవి సమ్మేళనంలో శ్రీమతి బసవరాజు రాజ్యలక్ష్మి, శ్రీయుతులు పైడిపాటి సుబ్బరామశాస్త్రి, త్రిపురనేని వెంకటేశ్వరరావు, సుంకర సత్యనారాయణ, కందుకూరి రామభద్రరావు, రెంటాల గోపాలకృష్ణ, దేవరకొండ చిన్న పృష్ణశర్మ, ఏనుగుపాటి కంచి వరదరాజు, తంగెళ్ళ పాండురంగశర్మ, అడ్డుమిలి పూర్ణచంద్రరావుగారలు స్వీయ కవితలను గానం చేశారు.

శ్రీ నవ్యభారతి యువరచయితల సంఘం అధ్యక్షులు శ్రీ కంచి వాసుదేవరావుగారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

హిందూపురం పట్టు జవుళి వర్తక సంఘం

ప్రథమ వార్షికోత్సవం

హిందూపురం ఏప్రిల్ 6—స్థానిక హోల్‌సేల్ పట్టు జవుళి వర్తక సంఘ ప్రథమ వార్షికోత్సవం గత నెల 25 వ తేదీన శ్రీ వాసవీ ధర్మశాలలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశ్రేష్ఠి అధ్యక్షతన జరిగింది. ప్రధాన వక్తగా ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జాలూరి పీరేశలింగం గుప్త వచ్చారు ఈ యనను స్థానిక పట్టుల వర్తక సంఘం సన్మానించింది.

సాయంకాలం జరిగిన పట్టణ జవుళి వర్తకసంఘం ప్రథమ వార్షికోత్సవ సభజరిగింది. శ్రీ పి. సి. కృష్ణయ్యశ్రేష్ఠి అతిథులకు స్వాగతం పలికారు. సంఘ కార్యదర్శి శ్రీ డి. రాధాకృష్ణ నివేదిక సమర్పించారు.

సభాధ్యక్షులు శ్రీ కృష్ణయ్యశ్రేష్ఠి ప్రసంగిస్తూ వర్తకుల సాధక బాధకాలను వివరించి ప్రభుత్వం వర్తకులకు అన్నివిధాలా సహాయపడాలని, వర్తకులు రాజకీయంగా ముందడుగు వేయాలని అన్నారు.

అనంతరం శ్రీ జాలూరి పీరేశలింగం గుప్త ప్రసంగిస్తూ పరిశ్రమదారుడు, వర్తకుడు పరస్పర సహకారంతో మసలుకొంటే వ్యాపారం అభివృద్ధి చెందగలదని అంటూ వర్తకులకు కావలసిన సహాయం ఫెడరేషన్ ద్వారా తనకు వీలు వున్నంత మట్టుకు చేయింపగలనని వివరించారు.

సమావేశంలో అయ్యదేవర కాళేశ్వరరావుగారి అస్తమయానికి సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

సభానంతరం బెంగుళూరు సరసవాణి ఆర్కెస్ట్రా సంగీత కచేరీ జరిగింది. సంఘ కార్యదర్శి శ్రీ డి. రాధాకృష్ణ వందన సమర్పణ చేశారు.

పట్టభద్రుల రిజిష్టరు

ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారు ప్రకటన

వాల్తేరు, ఏప్రిల్ 6— పట్టభద్రుల రిజిస్టరు 1962 మే నెల ఒకటవ తేదీ నుంచి, జూన్ 30 వ తేదీ వరకు మూయబడుతుందని ఆంధ్రా యూనివర్శిటీ రిజిస్ట్రారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

రిజిస్టరైన పట్టభద్రుల ప్రాథమిక జాబితా అమ్మకానికి సిద్ధంగా వుండగలదని, ఆ ప్రకటనలో తెలియ జేశారు. ఒక్కొక్క ప్రతి వెల ఏడు రూపాయలు. రిజిస్టరైన పట్టభద్రుల జాబితాలో ఇంకా పేర్లు నమోదై యుండి, వారు వ్యాధిగ్రస్తులై ఉన్న పక్షంలో అట్టి వారి పేర్లను ప్రత్యేకించి సెనేట్ సభ్యులు, యూనివర్శిటీ తదితర అనుబంధ కళాశాల అధ్యాపకులు (ప్రిన్సిపాల్స్) పంపవలసిందిగా ఆ ప్రకటనలో కోరారు.

ఈ జాబితాలో చేరదలచిన వారు, ఎవరైనా జాబితా నుంచి తొలగించాలనే అభ్యంతరాలను తెలియజేయ దలచినవారు పంపే సమాచారం వచ్చే జూన్ ఒకటవ తేదీ వరకు తీసుకొనబడుతుంది.

పట్టభద్రుల తుది జాబితా జూలై ఒకటవ తేదీ నాటికి లభ్యమవుతుంది.

సర్వోదయ సమ్మేళన మహాసభలు

విజయవాడ, ఏప్రిల్ 6—ఆంధ్రప్రదేశ్ నాలుగవ సర్వోదయ సమ్మేళన ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యం గారు ఈ క్రింది ప్రకటన చేశారు.

"ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళనం ఈ నెల 26,27,28 తేదీలలో విజయవాడలో జరుగుతుంది. సమ్మేళనాన్ని గాంధి స్మారక నిధి అధ్యక్షులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ ప్రారంభిస్తారు. ఈ సందర్భంలో భూదీ, గ్రామ పరిశ్రమ ప్రదర్శనం 18 వ తేదీన ప్రారంభమై 30 వ తేదీ వరకు వుంటుంది.

"విజయవాడలో జరిగే ఈ సర్వోదయ సమ్మేళనం విజయవంతం చేయడానికి అన్నివిధాల సహాయ, సహకారాలు అందించవలసిందిగా, విరాళాల ద్వారా, వస్తు రూపంగా దాతలు సహాయ పడవలసిందిగా కోరుతున్నాను.

"విరాళాలను "స్వాగత సమితి కార్యాలయం, నాలుగవ సర్వోదయ సమ్మేళనం, ఆంధ్రరత్న భవనం, విజయవాడ" పంపవలెను.



విజయవాడ దక్షిణ నియోజకవర్గం ఉప ఎన్నిక సందర్భంలో 13 వ వార్డులో కాంగ్రెసు ఎన్నికల కార్యాలయానికి ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. దీనిలో డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, శ్రీ మరుపిళ్ళ చిట్టి, శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుద్దుస్ ప్రభృతులు కలరు.

రిక్షా కార్మికుని ధర్మగుణం

దొరికిన 13 వందల బంగారు నగ అప్పగింత

విజయవాడ, ఏప్రిల్ 6— శ్రీమతి కట్టా వెంకటసుబ్బమ్మ (ఓగిరాల కృష్ణాజిల్లా) ఈనెల నాలుగవతేదీన రిక్షామీద విజయవాడలో బంగారపు కొట్ల బజారుకు వెళ్ళి 13 వందల రూపాయల విలువగల 14 సవర్సుల బంగారు నగను రిక్షాలో మరచిపోయింది. తిరిగిచూసుకోగా రిక్షాలేదు. ఊరంతా గాలించింది. చివరకు విజయవాడ సైకిల్ రిక్షా యూనియన్ ఆఫీసుకు వెళ్ళి కార్యదర్శి ఇంటికి వెళ్ళగా తను ఎక్కిన సైకిల్‌రిక్షాకో రిక్షాలాగే అతను అక్కడ వున్నాడు.

కార్యదర్శి శ్రీ బెల్లపు శ్రీరాములు గారికి సైకిల్‌రిక్షా అతను అప్పటికే దొరికిన సొత్తును అప్పగించాడు. గుర్తులు చెప్పగా 14 సవరసల బంగారు నగనుపోగొట్టుకున్న శ్రీమతి సుబ్బమ్మగారికి అప్పగించారు.

రిక్షావానిని, యూనియన్ కార్యదర్శిగార్ల ధర్మగుణాన్ని పొగడుతూ శ్రీమతి కట్టా వెంకటసుబ్బమ్మగారు స్వయంగా ఈ ప్రకటన చేశారు.

జాతీయ కార్మికసంఘ సమావేశం

రాజమండ్రి, ఏప్రిల్ 6— రాజమండ్రిలోని స్టోన్ వేర్ పైప్ ఫ్యాక్టరీ జాతీయ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం గత నెల 27 వ తేదీన శ్రీ కలబరిగి రామారావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ కలబరిగి రామారావు తమ అధ్యక్షోపన్యాసంలో కార్మికులు ఐక్యతతో పనిచేయాలని ఉద్బోధించారు, శ్రీ మాకా చిట్టెయ్య శ్రీ డి. జార్జి ప్రభృతులుకూడా ఈ సందర్భంలో మాట్లాడారు.

ఫ్యాక్టరీ కార్మికులకు 1960-61 సంవత్సరానికి బోనస్ ప్రకటించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించారు కార్మికులకు ఒక సైకిల్ షెడ్‌ను,విశ్రాంతి గృహాన్ని నిర్మించాలని కూడా మరొక తీర్మానంలో వీరు విజ్ఞప్తి చేశారు.

నూతన సంవత్సరానికి ఈ క్రిందివారిని కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకున్నారు:

శ్రీ కలబరిగి రామారావు (అధ్యక్షుడు), శ్రీ ఎం. నరసింహమూర్తి (కార్యదర్శి), శ్రీ ఎస్. సోమరాజు (సహాయ కార్యదర్శి) శ్రీయుతులు వి. సోమరాజు పి లక్ష్మణరావు ఎస్. వెంకటరావు, ఎమ్. చిట్టెయ్య, జి. సాంబశివరావు, ఎం కొండలరావు, జి. చిన ముత్యం (కార్యవర్గ సభ్యులు).

"జాతీయైక్య భావమే దేశాభివృద్ధికి మార్గం"

ముఖ్యమంత్రి ఉగాది శుభసందేశం

హైదరాబాద్, ఏప్రిల్ 5—

కుల, మత, వర్గ, భాషా, ప్రాంతీయ సంకుచిత ధోరణులను విడనాడి భారతీయు లందరు ఏకైక జాతి అనే సమైక్య భావాన్ని పెంపొందించుకున్నప్పుడే దేశాభివృద్ధి ఆటంకరహితం కాగలదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి ఉగాది పర్వ సందర్భంలో ఆకాశవాణిద్వారా ప్రజలకు సందేశం ఇచ్చారు.



ముఖ్యమంత్రి ఉగాది సందేశం పూర్తి పాఠం ఇది :—

మనమందరం ఉత్సాహంతో ఎదురుచూచే ఉగాది రానేవచ్చింది. ప్రకృతి అంతా కొత్త చైతన్యంతో కిలకిలలాడే యీ ఉగాది, దేశమంతటికి కూడా ఉత్సవదినం. శుభకృత్ సంవత్సరానికి స్వాగతమిస్తూ, యీ శుభ సందర్భాన మీ అందరకూ నా శుభాకాంక్షలను సమర్పిస్తున్నాను. ప్రకృతిలో నూతనశక్తి పరవళ్ళుతొక్కినట్టే, మనలోకూడా విస్తృత వినిర్మల శక్తి ఉదయించగలదని ఆశిస్తున్నాను. గడచిన సంవత్సరాన్ని, అనగా ప్లవసంవత్సరాన్ని ఎలక్షన సంవత్సరం అనవచ్చు. ఆ సంవత్సరంలో మనం మన సంకల్పాలను, లక్ష్యాలను నిర్దేశించుకున్నాం. అప్పుడు భావ ప్రకటన. ఇక శుభకృత్ సంవత్సరాదిలో, మనం శుభకరమైన క్రియాశక్తిని ప్రకటించుకోవాలి. కాలపురుషుడు మనకు, ప్రపంచానికి శుభంచేయాలనేసంకల్పంతోనే శుభకృత్‌పేరుతో ప్రత్యక్షమవుతున్నాడు. మరి యీ శుభకృత్ సంవత్సరాన్ని నిజంగా శుభకరంగా చేసుకోవలసిన బాధ్యత, చేసుకోగలిగిన సామర్థ్యం మనది, ప్రజలది.

ప్రజలని ఎందుకు అంటున్నానంటే సంకల్ప శక్తిప్రజాహృదయానికి చెందినట్టిది. ఆసంకల్పాన్ని ఆచరణలోనికి తెచ్చే సంస్థామాత్రమే ప్రభుత్వం. అంటే ప్రజలందరి తరపున ప్రాతినిధ్యం వహించి, క్రియా రంగంలో పాటుపడే సంస్థామాత్రమే ప్రభుత్వం. అంటే ప్రభుత్వపుస్థాయి ప్రజల మానసిక స్థాయిపై ఆధారపడి ఉంది. నిత్య జీవితంలో ప్రజలు ప్రవర్తించే తీరు తెన్నులే, ప్రభుత్వంలో ప్రతిఫలిస్తాయి. ప్రజలందరి శ్రేయస్సును ఐకైక లక్ష్యంగా పెట్టుకున్నది మన రాజ్యాంగం. ఈ అనాది ఆదర్శమే ప్రభుత్వ విధానాలలోనూ ప్రతిబింబిస్తుంది. అయితే, కేవలం మంచి ఆదర్శాలను పట్టివేసినంత మాత్రానే చాలదు. ఆ ఆదర్శాలను ప్రజలు తమ జీవితాలకే మార్గదర్శకాలుగా పాటించాలి. ఇది ప్రజల మానసిక స్థాయిలో జరగాలి. మన లక్ష్యంగా పెట్టుకున్న శ్రేయోరాజ్యమనే దానికి తగిన దృక్పథం, మనస్తత్వం, ప్రవర్తన ప్రజలకు అలవడాలి. ప్రభుత్వానికి శ్రేయోరాజ్య లక్ష్యాన్ని నిర్దేశించి, మళ్ళీ మనం మన పాత్ర ధోరణులనే, 'ఎవడికి వాడే' అనే సంకుచిత స్వార్థ ధోరణులనే ఆర్థిక సాంఘిక రంగాలలో ప్రదర్శిస్తే లాభం ఏమిటి?

శ్రేయోరాజ్యానికే మారుపేరైన సోషలిస్టు రీతిసమాజపు ముఖ్య సూత్రం ఇది—అందరూ సరిగా, మనస్ఫూర్తిగా కష్టించాలి. అందరూ ఏలోపం లేకుండా జీవిత వికాసాన్ని అనుభవించాలి. ప్రకృతి పుష్కలంగా మనకు సంపదను అందరికి సరిపడ సంపదను సమకూరుస్తున్నప్పుడు, మనం ఒకరి నొకరు వంచించుకొనడం గాని, పీడించుకొనడం గాని, ఒకరి కష్టాన్ని మరొకరు కొల్లకొట్టడం గాని అన్యాయమే కాక, అజ్ఞానమని అంటాను. మనం ఈ అజ్ఞానంలో ఒకళ్ళకొకళ్ళం అడ్డు రాకపోతే, కష్టంలోనే ఉంది సరైన ప్రతిఫలాన్ని సంపాదించుకొనే శక్తి. అరహస్యాన్ని తెలుసుకున్నారు కాబట్టే, మన పూర్వీకులు కష్టఫలే అన్నారు. ఫలించడమే పనియొక్క తత్వం. కాబట్టి మనలో ప్రతిఒక్కరూ తమ సరళ హృదయానికి, బుద్ధికి అనుగుణంగా కష్టపడితే, మనం పెట్టుకున్న శ్రేయోరాజ్య లక్ష్యాలన్నిటికి అమకూర్చుగా శ్రమిస్తే, మనం రూపొందించుకొనే నాన్ వీధ సంస్థలన్నీ కూడా ప్రజలకు నిజమైన సంక్షేమ కేంద్రాలుగా వర్ధిల్లుతాయి. ఇంకొకరికి ఏదో విధమైన అన్యాయం, ఇబ్బంది కలిగించకుండా జీవించలేక పోతున్నామనే పూర్వ విచారం కూడా శ్రేయోరాజ్యంలో నమసి పోతుంది.

ఎందుకంటే, వైజ్ఞానిక సహాయంతో ప్రకృతి తరగనట్టి సంపద అవుతోంది ఉన్నచిన్నదిగా అయినప్పుడు, అదీ అందరకూ సరిపోనప్పుడు, దాన్ని పెంచుకొనే దారి తెలియనప్పుడు, ఆ ఉన్నదానినే ఎవరు ఎక్కువగా చేజిక్కించుకుందామా అని తలపోస్తూవుంటారు. ఇప్పుడు ఆర్థిక పరిణామంలో ఆపూర్వ దశ తొలగిపోయింది. మనిషికి ఎంత సంపద కావాలంటే అంత సంపదను ఇవ్వడానికి సిద్ధంగావుంది ప్రకృతి. ఈ భౌతిక సంపదను సాంఘిక వికాసంగా, మానసిక ఆనందంగా మార్చుకోవలసిన ధర్మం. మార్చుకోగలిగిన అవకాశం మనది.

ఈ ఉగాదినాడు చెట్టుచెటున, చిగురు చిగురున ప్రకృతి ఎలాగైతే నవ్వుతూ, కేరింతలు కొట్టుతూ ఉన్నట్టు, పాటలు పాడుతున్నట్టు కనబడుతోందో, అలాగే మనంకూడా స్వార్థమనే శీతాకాలంలోంచి, దాని చలిగాలులలోంచి బైటపడి, అందరి శ్రేయస్సు అనే వసంత ఆగమనాన్ని ఆనంద పూర్వకంగా ఆహ్వానించుదాం. శతశతాబ్దాలక్రితం మన పూర్వీకులు, మన దేశాన్ని మానవ చరిత్రకే పతాక శీర్షికగా శోభిల్లేట్టు ఎలా రూపొందించారో, మనం రానున్న తరాలవారు కథలుగా, కావ్యాలుగా, ఇతిహాసాలుగా, ఆటలో, పాటలో, బొమ్మలో కమ్మగా చెప్పుకునే విధంగా దేశాన్ని రూపొందించుకుందాం.

ఆమధ్య దేశమంతా పర్యటించాను- బాటసారిగా, కన్యాకుమారి నుంచి కాశ్మీరందాకా. నాలుదిక్కులు ఏకమైపోయి, మన మనస్సును క్షణమాత్రం పరవశం చేసే కన్యాకుమారివద్ద నిలబడ్డప్పుడు, నాకు భారతమాత చరణ పద్మాల ముందు నుంచున్నట్టు వుంది. ఏదో ఆనందం, ఏదో మహా ప్రశాంతి! దేశంలోని తేజస్సు తటిత్తుల మెరిసింది. అలాగే హిమాలయ పర్వతాలా, హిమపూరిత హిరణ్మయకాంతులను చూసినప్పుడు, భారతమాత ప్రసన్న దృష్టిని చూస్తున్నట్టువుంది. దేశమే అజరామరమైన జీవశక్తితో నా ముందు నిలువునా లేచి, నిలబడ్డట్టు, నేనే ఆ తేజోమయ రూపానికి ఒక చిన్న నీడనని అన్పించింది. అది నిజంగా అపూర్వ అనుభవం. మనం వస్తూ వుంటాం, పోతూవుంటాం. కాని

[మిగతా 8 వ కాలంలో]

ఖమ్మంలో జాతీయ పొదుపుఉద్యమ ప్రచారం

20 వేలు వసూలు

ఖమ్మం, ఏప్రిల్ 6-ఖమ్మం డిప్యూటీకలెక్టర్ శ్రీ ఎ. రాజారెడ్డి, తహసీల్దార్ శ్రీ ఎం. ఎ. హఫీజ్, జిల్లా జాతీయ పొదుపు ఉద్యమ నిర్వాహణాధికారి శ్రీ ఆర్. వెంకటేశ్వర్లు, జిల్లా కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ కృష్ణస్వామి ప్రభృతులు జాతీయ పొదుపు ఉద్యమంపై ఇంటింటికి ప్రచారంచేసి 20 వేల రూపాయలు సేకరించారు.

ఈ సందర్భంగా గతనెల 28 వ తేదీన జరిగినసభకు కలెక్టర్ శ్రీ వి. శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. శ్రీ ఎ. రాజారెడ్డి సభికులకు స్వాగతం పలికారు జిల్లాపంచాయతీ ఆఫీసర్ శ్రీ వి. కృష్ణారావు బహుమతులుపంచారు

కర్నూలుజిల్లా పరిశ్రమల అధికారిపై ఆరోపణలు

కలెక్టర్ సంజాయిషీ కోరినట్టు వార్త

కర్నూలు, ఏప్రిల్ 6—కర్నూలు జిల్లా పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ సి. ఆర్. డేనికిన్ దాదాపు లక్ష ఐదువేల రూపాయల సొమ్మును కుటీర, లఘు పరిశ్రమలకు ఖర్చు చేయకుండా వృథా చేసినట్లు ఆరోపించ బడిందని. కిందటి నెల 31 వ తేదీన జరిగిన జిల్లా పరిషత్తు మూడవస్థాయి సంఘ సమావేశంలో జిల్లాకలెక్టర్ శ్రీ గురిదాస్ అసిస్టెంట్ డైరెక్టర్ నుంచి ఈ విషయంలో సంజాయిషీ కోరినారని తెలుస్తున్నది.

అంతేకాక కుటీర పరిశ్రమలనిర్వాహణపై సమగ్రమైన నివేదికను సమర్పించాలని కూడా కలెక్టర్ కోరినారు.

పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ పంచాయతీ సమితులకు తెలియకుండానే తనే కుటీర పరిశ్రమలను మంజూరు చేస్తూ వచ్చారని శ్రీ పి. పుల్లారెడ్డి (ఆళ్ళగడ్డ), శ్రీ బి తిమ్మారెడ్డి (నందికొట్కూరు) గార్లు ఆరోపించారని, ఈ విషయాన్ని రాష్ట్రపరిశ్రమల శాఖాధికారికి జిల్లాపరిషత్తు రిపోర్టు చేసిందని తెలుస్తున్నది.

చేవెండ్రలో మేలా ఉత్సవాలు

చేవెండ్ర, ఏప్రిల్ 6—ఒంటమిల్లి పంచాయతీ సమితి ఆధ్వర్యాన చేవెండ్రలో మార్చి 24, 25, 26 తేదీలలో మేలా ఉత్సవాలు జరుపబడినవి. సమితి అధ్యక్షులు శ్రీ పిన్నింటి పమిదేశ్వరరావు జండాప్రతిష్ఠాపన చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎన్. వీరయ్య చౌదరి ప్రారంభోత్సవం చేశారు. రెండవ రోజు కార్యక్రమంలో బంగారు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఎస్. ఎస్. జయరామ్, శ్రీ జె ఎలిషాగార్లు మేలా ఉత్సవాలు, ప్రణాళికలను గురించి ప్రసంగించారు.

మూడవ రోజు జిల్లా పంచాయతీ ఆఫీసరు శ్రీ ఉపేంద్రరావు, జిల్లాపరిషత్తు కార్యదర్శి శ్రీ బాలకృష్ణమూర్తిగార్లు ప్రసంగించారు

జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ ఎన్. వి. ఆర్ జి. సుబ్బారావు ఆటలలో గెలుపొందిన వారికి బహుమతులు పంచిపెట్టారు. సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ శ్రీ బి ఆర్థర్‌పాల్ కృతజ్ఞత ప్రకటించారు.

అంబాజీపేట రోజువారీ మార్కెట్టు తగాదా

పంచాయతీ కమిషనర్ స్టే ఆర్డరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, ఏప్రిల్ 6— అంబాజీపేటలో ప్రతినిత్యం కొనసాగే ప్రవేటు మార్కెట్‌ను అంబాజీపేట పంచాయతీ చేబట్టడానికి చేసిన ప్రయత్నంను వెంటనే నిలుపుదలచేస్తూ, పూర్వపు మాదిరిగానే ప్రవేటు వ్యక్తుల అజమాయిషీలోనే కొనసాగనీయాలని ఆదేశిస్తూ కాకినాడలోని పంచాయతీ రాజ్యడిప్యూటీ కమిషనర్ టెలిగ్రాంద్వారా ఆదేశం గ్రామపంచాయతీకి పంపారు.

అంబాజీపేటలో రోజువారీ మార్కెట్ జరిగే స్థలం మేడిద వారికి [illegible] చెందిన స్థలంలో మార్కెట్టు [illegible] సదుపాయాలుచేసి నిర్వహిస్తూ పంచాయతీ వారు వేస్తున్న మార్కెట్ పన్నును చెల్లిస్తూ నిర్వహిస్తున్నారు.

ఇది ఇలా ఉండగా ఇటీవల గ్రామ పంచాయతీవారు ఆ మార్కెట్‌ను వారి స్థలంలోనుంచి తప్పించి ఇతర స్థలంలో పెట్టుకోవలసినదిగా వర్తకులను ఆదేశించారు

రోజువారీ మార్కెట్‌లో దుకాణాలు పెట్టుకునేవారంతా సమావేశమై పూర్వపు మాదిరిగా మేడిదివారి మార్కెట్‌లోనే బజారుపెట్టడానికి నిర్ణయంచేసుకున్నారు. గ్రామ పంచాయతీ వేరే స్థలంలో ఎంబిస్కు వేసి మార్కెట్ అందులో పెట్టమని వర్తకులను ఆదేశించినా వర్తకులు పాత బజారులోనే రోజూ దుకాణాలు పెట్టుకుంటున్నారు.

ఇది ఇలా ఉండగా చాలాకాలం నుంచి నిర్వహిస్తున్న రోజువారీ మార్కెట్ అక్రమంగా గ్రామ పంచాయతీ వేరే స్థలంలోకి మార్పుచేయుటకు ప్రయత్నం చేస్తూ, పాటదారును నియమించుకొనడం చట్ట విరుద్ధంగా ఉన్నదని, పై మార్పును ఆపవలసినదిగా మార్కెట్ నిర్వాహకుడు శ్రీ మేడిది వెంకటరత్నం కాకినాడలోని పంచాయతీ రాజ్య డిప్యూటీ కమిషనర్‌కు అపీలు చేయగా ఆయన పై విధంగా స్టే ఆర్డరు జారీచేశారు

మిట్టగూడెంలో ప్రణాళిక ఉత్సవాలు

మిట్టగూడెం, ఏప్రిల్ 6— తిరువూరు పంచాయితీ సమితిలోని దుందిరాలపాడు శివారు మిట్టగూడెంలో మార్చి 23, 24 25 తేదీలలో ప్రణాళికోత్సవాలు జరిగినవి బేడ్ మింటన్, చెడుగుడు, వాలీబాల్ మొదలగు ఆటల పోటీలు నిర్వహించబడినవి. వ్యవసాయ పారిశ్రామిక, ఆరోగ్య మహిళా సంక్షేమ, పశు సంవర్ధక ప్రదర్శనలు ఏర్పాటు చేయబడినవి 25 వ తేదీన పశు ప్రదర్శనం ఏర్పాటు చేయబడినది.

తిరువూరు ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు బంధా [illegible] గారు పేరు. తిరువూరు పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ నిన్నెకి రామకృష్ణయ్యగారు ప్రారంభోత్సవం చేశారు. ప్రదర్శనలకు ఉపాధ్యక్షులు శ్రీ కె పి. వి. రాఘవరావు ప్రారంభోత్సవం చేశారు అనంతరం జరిగిన సభలో మేలా ఉత్సవాల ప్రయోజనాలను గురించి పలువురు ప్రసంగించారు.

ఆకాశవాణి

ఆదివారం, ఏప్రిల్ 8

(శక 1884 చైత్ర 18)

విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని (హైదరాబాద్ నుంచి రిలే). 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ, 7-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమం-ఉపనిషత్కథావళి; కఠోపనిషత్: కథ, 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం: ఎమ్. ఎస్. బాలసుబ్రహ్మణ్యశర్మ. 8-00 ఆంగ్లమున వార్తలు, 8-30 పాలపెల్లి, 9-10 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం, 9-15 క్రికెట్ సమీక్ష (ఆంగ్లం). మ॥ 12-30 ఇప్పుర పొన్నుస్వామివిళ్ళె కృతులు: ఓలేటి వెంకటేశ్వర్లు. 1-00 పన్నాలాల్ ఘోష్: వేణువు, 1-30 లలిత సంగీతం: ఎస్. వి. గోవిందాచార్యులు, 1-50-తెలుగులో వార్తలు, 3-00 తరుణభారతి. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం: యోగ సంరక్షణ-హరికథ, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం: జానపద గేయాలు, 7-30 కె. రంగస్వామి, 9-00 ఆంగ్లమున వార్తలు. 9-15 పాల్వాట్ మణి అయ్యర్: మృదంగం, 9-30 సుగం సంగీత కచేరీ (ఢిల్లీ నుంచి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని: రామాయణ కథా కీర్తనలు-రచన: ఎన్. ఎ. నరసింహాచార్య, 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుంచి రిలే), 7-30 అమరవాణి (విజయవాడ నుంచి రిలే), 7-45 శ్యామలాదేవి: ఖయాల్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-35 సుబద్ధ సంగీత్, 8-45 పిల్లలకు పాటలు. మ॥ 12-30 చిత్ర జగత్, 1-00 రంగవల్లి, 1-50 తెలుగులో వార్తలు, 2-20 బాల వినోదం, 3-00 తరుణ భారతి (విజయవాడ నుంచి రిలే). సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నగరవాణి: ఫిల్మ్ స్టుడియో ఎలా పని చేస్తుంది? రూపకం-సమర్పణ: పై. సత్యనారాయణరావు; శ్రీమతి జె. ఎస్. శర్మ, 7-00 తెలుగులో వార్తలు, 7-30 చిత్ర సీమ, 8-30 శ్యామలాదేవి: ఖయాల్, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 సుగం సంగీత కచేరీ (ఢిల్లీ నుంచి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4,990 కిలో సై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె, 8-30 ఈదర నాగరా

ప్రతి జిల్లాకు ఒక పారిశ్రామిక వాటిక

ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లఘు పరిశ్రమల సలహా సంఘం సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 6—

ప్రతి జిల్లాకు ఒక పారిశ్రామికవాటిక ఏర్పాటు చేయాలని అఖిల భారత లఘు పరిశ్రమల సలహాసంఘం ఇండియా ప్రభుత్వానికి సిఫారసు చేస్తూ తీర్మానించింది.

ఈ సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చిన రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి డాక్టర్ యమ్. ఎస్. లక్ష్మీనరసయ్య ఈ విషయాన్ని నేరక్కడ వెల్లడించారు.

ప్రస్తుతం అయిదు లక్షల పెట్టుబడితో స్థాపించిన పరిశ్రమలను లఘు పరిశ్రమలుగా పరిగణిస్తున్నారు. అలా కాక, ఈ పరిమితిని పది లక్షల వరకు పెంచాలని సలహా సంఘం సూచించింది.

లఘు పరిశ్రమలలో పనిచేసే వారికి సాంకేతిక శిక్షణ నివ్వడానికి ప్రతి రాష్ట్రంలోను ఒక శిక్షణ కేంద్రం వుండాలనికూడా ఈ సలహా సంఘం సిఫారసు చేసింది.

ప్రస్తుతం ఇలాంటి శిక్షణ కేంద్రాలు దేశం మొత్తంమీద మూడు మాత్రమే వున్నవి.

పెద్ద పెట్టుబడిదారులు లఘుపరిశ్రమలలో కూడా జొరబడుతున్నారని, దీన్ని ఏ విధంగా నిరోధించాలని సమావేశంలో చర్చించారు కాని ఎలాంటి నిర్ణయం జరుగలేదు.

ఆంధ్రప్రదేశ్‌కు తగినంతగా విద్యుచ్ఛక్తి సరఫరా జరగాలని ఈ సమావేశంలో రాష్ట్ర లఘు పరిశ్రమల మంత్రి విజ్ఞప్తి చేశారు.

ఢిల్లీ వచ్చే విదేశీయులందరు ఆంధ్రప్రదేశ్‌లోతయారైన అటవస్తువులను ఎక్కువగా కొంటున్నారని, కాని ఢిల్లీలో మన అటవస్తువులకు తగిన డిపో లేదని, అందువల్ల ఒక డిపో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని డాక్టర్ లక్ష్మీనరసయ్య వెల్లడించారు.

ఏప్రిల్ 9 వ తేదీన రాజధాని నగరంలో లఘు పరిశ్రమల విస్తరణ శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం జరుగుతుంది. దీన్ని ఇండియా ప్రభుత్వం స్థాపిస్తున్నది.

కావలెను

అనుభవము, అర్హతలు గల మిడ్‌వైఫ్ కావలెను.

రిలయన్స్ నర్సింగ్ హోమ్, పాలకొల్లు, వి॥గో॥జిల్లా (ఎ.పి.) కి దరఖాస్తు చేయండి.

ఇండియా నుంచి అమెరికాకు చక్కెర సరఫరా

కేంద్ర ప్రభుత్వం ఏర్పాట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—అమెరికాతో కొత్తగా వస్తు వినిమయ ఒప్పందాన్ని కుదుర్చుకోవడ వల్ల పంచదార ఎగుమతుల అభివృద్ధికై ఇండియా ప్రారంభించిన ఉద్యమానికి కొన్ని ప్రతిబంధకాలు ఏర్పడినవని, ఈ ఒప్పందంప్రకారంఅమెరికానుంచి పత్తి, గోధుమను దిగుమతి చేసికొని, 50,000 టన్నుల పంచదారను సరఫరా చేయవలసి వుంటుందని తెలియవచ్చింది.

ఈ మొత్తం మేరకు పంచదారను పూర్తిగా అమెరికాకు 1962 జూన్ ఆఖరులోగా నౌకలద్వారా సరఫరా చేయడానికి కేంద్ర ఆహారశాఖవారు ప్రస్తుతం ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇండియానుంచి సరఫరాచేసే యాభై వేల టన్నుల పంచదార ధరలో నూటికి 120 వంతులవరకు అమెరికానుంచి పత్తిని దిగుమతి చేసుకోవలసి వుంటుందట.



విజయవాడ దక్షిణ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావును ఈ నెల నాలుగవ తేదీన ఇనుప వర్తక సంఘంవారు సన్మానించి నప్పటి ఫొటో

తృతీయ ప్రణాళికలో మొత్తం దేశంలో మలేరియా నిర్మూలన

పోయిన ఎనిమిదేళ్ళలో నూటికి 94 వంతుల కృషి సాధన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— 1953 నుంచి 1961 వ సంవత్సరం వరకు జరిగిన మలేరియా నిర్మూలన కృషి ఫలితంగా నూటికి 94 వంతుల వరకు వ్యాధి అరికట్టబడిందని అధికారులు ప్రకటించారు.

కిందటి సంవత్సరంలో జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమాల ఫలితాల గురించి చర్చ జరిగింది. 1961 జనవరి నుంచి నవంబర్ లోగా 89 లక్షల కేసులకు పరోక్షంగా 28,468 కేసులకు మాత్రమే వ్యాధి లక్షణాలు కనుపించాయని తెలియజేయబడింది.

తృతీయ ప్రణాళిక పూర్తి అయ్యేనాటికి దేశ మంతట మలేరియా నిర్మూలన జరగగలదని భావిస్తున్నారు.

1958—1961 సంవత్సరాలమధ్య జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమాలపై 43 కోట్ల రూపాయల సొమ్ము ఖర్చుచేశారు. తృతీయ ప్రణాళికలో ఈ కార్యక్రమానికి 55 కోట్లు కేటాయించారు.

మలేరియా నివారణ కార్యక్రమం ప్రారంభించిన నాటివరకుఅంటే 1953 వరకు ప్రతి యేటా 750 లక్షల మంది ఈ వ్యాధివల్ల బాధపడుతూ వుండేవారు.

వది లక్షలమంది చనిపోయేవారు. అప్పటి నుంచి ఈ సంఖ్యలు బాగా తగ్గుతూవచ్చిన వని అధికార వర్గాలు తెలియజేశాయి.

ఎన్నికల ఫలితాలపై పి. ఎస్. పి. సమీక్ష

అనేక రాష్ట్రాలలో తమ పార్టీ అపజయాలు పొందినందుకు కేంద్ర కార్యవర్గ విచారం

పాట్నా, ఏప్రిల్ 6—

మూడవ జనరల్ ఎన్నికలలో అనేక రాష్ట్రాలలో తమకు లోగడ వున్న బలాన్ని కోల్పోయినందుకు ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న ఇక్కడ ఆందోళన వ్యక్తపరచింది.

మూడు రోజులుగా ఇక్కడ జరిగిన జాతీయ కార్యవర్గం సమావేశం నిన్నటితో ముగిసింది. ఈ సమావేశానికి ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోకమెహతా అధ్యక్షతవహించారు.

మూడవ జనరల్ ఎన్నికలఫలితాలనుసమీక్షించినతర్వాత తమ అభ్యర్థులను బలపరచిన ఓటర్లకు కృతజ్ఞత తెలియజేస్తూ ప్రజాసోషలిస్టుపార్టీ ఒక తీర్మానం ఆమోదించింది.

వచ్చే అయిదేళ్ళలో దేశంలోని మితవాద శక్తులు, నియంతృత్వాన్ని వాంఛిస్తున్న అతివాదశక్తుల ప్రాబల్యం తగ్గవచ్చునని ఈ కార్యవర్గం భావించింది. ఈ సందర్భంలో ప్రజాస్వామ్య సోషలిస్టుశక్తులు సమైక్యం కావలసిన అవసరం వుందని కూడా ప్రజాసోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం భావించింది.

సోషలిస్టు, ప్రజాసోషలిస్టు పార్టీలు తమ విభేదాలను విస్మరించి సమైక్యంగా కృషిచేయవలెనని రెండు పార్టీలలోను ఎక్కువమంది సభ్యులు వాంఛిస్తున్నారని కార్యవర్గం గుర్తించింది.

ఈ రెండు పార్టీల సమైక్యానికి ఈ పద్ధతి బోహదకారి అయితే జాతీయ కార్యవర్గం హర్షిస్తుందని, అది రాజకీయ పార్టీల కిలయిక మాత్రమే చాలదని కార్యవర్గం భావించింది. రెండు పార్టీలు సంలీనం కావలెనని ప్రజాసోషలిస్టు పార్టీ వాంఛిస్తున్నప్పటికీ తమ పార్టీ కార్యక్రమాలు విచ్ఛిన్నం కావడానికి అంగీకరించమని జాతీయ కార్యవర్గం తెలియజేసింది.

ఈ ఎన్నికలలో సంభవించిన పరాజయం వల్ల కార్యకర్తలు, నిరుత్సాహపడకుండా ప్రజాస్వామ్య సోషనిస్టు సమాజ నిర్మాణానికి, కృషిచేయవలెనని ఈ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఆఫ్రికా, ఆసియా దేశాలలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో సైనిక నియంతృత్వం, ఏకపార్టీ పాలన ఏర్పడినప్పటికీ ఇండియాలో ప్రజాస్వామ్య వ్యవస్థ నిరపడిందని కార్యవర్గం తన తీర్మానంలో పేర్కొన్నది.

ఇటీవల జరిగిన ఎన్నికలలో కుల, మత ధోరణులు ప్రబలినందుకు ఈ కార్యవర్గం తన విచారాన్ని వ్యక్తపరచింది.

లారీ ప్రమాదంలో ఐదుగురి దుర్మరణం

గుమ్మిడిపూండివద్ద ఘోర ప్రమాదం

మద్రాసు ఏప్రిల్ 6—గత మంగళవారం రాత్రి ఒక లారీ తూముకు గుద్దుకొని గోతిలో తలక్రిందుగా పడిపోవడంచే అందులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మరణించారు. మరొకరుఆస్పత్రిలో చనిపోయారు. ఈ ప్రమాదం మద్రాసు నుంచి గుమ్మిడిపూండి పోయే రోడ్డులో జరిగింది.

ఈ లారీ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారి పి. డబ్ల్యు. డి. శాఖకు చెందినది. నాగార్జున సాగర్ ప్రాజెక్టుపనిమీద ఈలారీ సూళ్ళూరుపేట వెళ్ళి వస్తూన్నది.

ప్రమాద స్థలంలో మరణించిన నలుగురిలో ఆంధ్ర పి. డబ్ల్యు. డి. సూపర్ వైజరు శ్రీ వీరభద్రరావు కూడా ఉన్నారు. మరో ముగ్గురిని అనుమతికి చేర్చగా వారిలో ఒకరు నిన్న ఉదయం మరణించారు. ఇద్దరు కోలుకుంటున్నారు

చెంగల్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఈ లారీ సూళ్ళూరు పేటలో గత మంగళవారం రాత్రి గాస్ సిలిండర్లను ఎత్తించుకొని బయలుదేరింది. గుమ్మిడిపూండిలో కొంతమంది ప్రయాణీకులను ఎక్కించుకొన్నది.

సూపర్ వైజర్‌ముందు సీట్లో కూర్చున్నారు. ప్రయాణికులు ముగ్గురు సిలెండర్ల పైన కూర్చున్నారు డ్రైవరుమాత్రం గాయపడకుండా తప్పించుకొని తరువాత పోలీసులకు వశమయ్యాడు.

రాజమండ్రి, ఏప్రిల్ 6—అఖిల భారత మూడవ తరగతి పోస్టల్ ఉద్యోగుల సంఘం రాజమండ్రి శాఖ సర్వసభ్య సమావేశం ఈ నెల రెండవ తేదీన ఇక్కడ జరిగింది. ప్రాంతీయ కార్యదర్శి శ్రీ టి. జయంత్. నిర్వాహక కార్యదర్శి శ్రీ బాదర్ హుస్సేన్ ఈ సభలో ప్రసంగించారు. ఆంధ్రప్రాంతం మూడవ తరగతి పోస్టల్ ఉద్యోగుల సమావేశం జూన్ మొదటివారంలో రాజమండ్రిలో జరపాలని ఈ సభలో తీర్మానించారు.

ఐ.ఎ.ఎస్. ఉద్యోగుల వేతనాలు

సవరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6—కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతింపులు జరిపిన మీదట పరిపాలనా శాఖోద్యోగుల (ఐ. ఎ. ఎస్) వేతనాలను సవరించిందని నిన్న ఇక్కడ వెలువడిన ఒక అధికార వార్తలద్వారా తెలియవచ్చింది.

సవరించిన వేతనాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

జూనియర్: 400-400-500-40 700-యి బి-30-1,000 రూపాయలు.

సీనియర్: (ఎ) 900-50-1,000-60-1 600-50-1,800॥ (బి) సెలక్షన్ గ్రేడు 1 800-100-2,000 రూపాయలు.

సెలక్షన్ గ్రేడు పదవులను ప్రవేశపెట్టడం ఇదే ప్రథమమని తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల వలెనే ఉద్యోగి కాల పరిమితిని 25 సంవత్సరాలనుంచి 22 సంవత్సరాలకు తగ్గించారు.

జూనియర్ గ్రేడు ఉద్యోగులకు కొత్త స్కేలు సవరించి వేతనంకాక అదనంగా కరువుభత్య మనేది వుండదు.

సెలక్షన్ గ్రేడు పదవులు మినహాగా మిగత ఉద్యోగాలలో సవరించిన వేతనాలు 1960 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలులోకి రాగలవని తెలియవచ్చింది.

ఏప్రిల్ ఐదవతేదీ నుంచి కేరళకు చెందిన చిన్న తరహా పరిశ్రమల యజమానులు 17 మంది ఢిల్లీ, లూధియానా, జలంధర్, అమృతసర్, బొంబాయిలలోని పరిశ్రమ కేంద్రాలను సందర్శించడానికి మూడు వారాలు పర్యటిస్తారు

ప్రపంచంలో కోటి మంది అంధులు

జెనీవా, ఏప్రిల్ 6—ప్రపంచంలో మొత్తం కోటిమంది అంధులు కలరని, వీరిలో ఆరు లక్షల 50 వేల మంది పిల్లలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇక్కడ ప్రకటించింది.

సరైన చికిత్స, ఆపరేషన ద్వారా వీరిలో చాలామంది అంధత్వాన్ని నివారించవచ్చునని ఈ సంస్థ ప్రకటనలో కలదు.

రాజస్థాన్ అసెంబ్లీలో రెండు అవిశ్వాస తీర్మానాలు

ప్రవేశార్హత కోల్పోయినట్టు వార్త

జైపూర్, ఏప్రిల్ 6—రాజస్థాన్ శాసన సభ నిన్నటి సమావేశంలో రెండు అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనలను ప్రవేశపెట్టడానికి తగిన సంఖ్యాబలం లేకపోవడంచే ఆ తీర్మానాలకు ప్రవేశార్హత లేకుండా పోయిందని తెలియవచ్చింది.

మొదటి అవిశ్వాస తీర్మానాన్ని సోషలిస్టు సభ్యుడు శ్రీ శ్రీకిషన్ ప్రవేశపెట్టగా ఏడుగురు సభ్యులు మాత్రమే బలపరచారు.

రెండవ తీర్మానాన్ని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ మురళీధర వ్యాస్ ప్రవేశపెట్టగా ఆరుగురు సభ్యులు మాత్రమే బలపరచారు.

మొత్తం 176 మంది సభ్యులుగల శాసన సభలో 1/5 వ వంతు సభ్యులు అవిశ్వాస తీర్మానాన్ని బలపరచిన పక్షంలోనే ఆ తీర్మానానికి ప్రవేశార్హత వుంటుంది.

బీహారు అసెంబ్లీలో స్వతంత్ర పార్టీ సభ్యుల వాకౌట్

పాట్నా, ఏప్రిల్ 6— బీహారు శాసన సభలో ప్రధాన ప్రతిపక్షమైన స్వతంత్ర పార్టీ సభ్యులు, బడ్జెట్ చర్చలో తమ పార్టీ సభ్యులు పాల్గొనడానికి స్పీకరు తగిన అవకాశం ఇవ్వనందుకు నిరసనగా నిన్నటి సమావేశాన్ని బహిష్కరించి బయటకు వెళ్ళిపోయారు.

సమావేశం వదలివెళ్ళేముందు అసెంబ్లీలో స్వతంత్రపార్టీ చీఫ్ విప్ శ్రీ తారాప్రసాద్ బక్షీ మాట్లాడుతూ, స్పీకర్ అవలంబించిన విధానానికి నిరసనగా తాను, తమ పార్టీ సభ్యులు సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని అన్నారు. అనంతరం స్వతంత్ర పార్టీ సభ్యులు సమావేశం వదలి బయటకు వెళ్ళిపోయారు.

బర్మా బియ్యం

కాలికట్‌కు చేరవేత

కాలికట్, ఏప్రిల్ 6—ఇండియాకు 9,400 టన్నుల బర్మా బియ్యం కొనివస్తున్న అండారి అనే స్టీమరు నిన్న కాలికట్ రేవు చేరుకొన్నది. ఈ విషయం రేవు అధికారి కెప్టెన్ పి. కె. ఆర్. నాయర్ తెలియజేశారు.

ఈ సరుకు ఇక్కడ దించి వెస్ట్‌హిల్‌లోని కేంద్ర నిల్వల డిపోలో ఉంచి మలబార్ ప్రాంతాలకి వినియోగిస్తారు.

జనాభా పెరుగుదలకు అనుగుణంగా విద్యావ్యాప్తి

కష్టసాధ్యంగా వున్నదని ఆసియా విద్యామంత్రుల సమావేశంలో వివరణ

టోక్యో, ఏప్రిల్ 6—జనాభా పెరుగుదలకు అనుగుణంగా విద్యావ్యాప్తి జరగడం అనుకున్న దానికంటె క్లిష్టంగా వున్నదని నేడిక్కడ ప్రారంభమైన ఆసియా దేశాల విద్యామంత్రుల ప్రథమ సమావేశంలో ప్రతినిధులకు వివరించబడింది.

ప్రపంచ విజ్ఞానసమితి తాత్కాలిక డైరెక్టరీ జనరల్ శ్రీ రెగ్ మెహ్యూ మొన్న ఇక్కడ మాట్లాడుతూ, జనాభా పెరుగుదల అంచనాలకంటె రెండుకోట్లు ఎక్కువ పెరిగినదని 1959 సంవత్సరం నుంచి సేకరించిన జనాభాలెక్కలవల్ల తెలుస్తున్నదని అన్నారు.

1960 వ సంవత్సరం కరాచీ పథకం క్రింద, 1980 సంవత్సరం నాటికి పిల్లలందరికి ఉచిత నిర్బంధ విద్యనేర్పాలని ఉద్దేశింపబడిందని, కాని ఇప్పుడు విద్యావేత్తలు తమ అంచనాలను సవరించుకోవలసి వుంటుందని ఆయన వివరించారు.

Printed and Publishedby K.L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Narla Venkateswara Rao.

ధరవరలు

మద్రాసు బులియన్ మార్కెట్

మద్రాసు, ఏప్రిల్ 6—

సవరన్	98-50
బంగారం రెడీ	123-00
ఫార్వర్డ్	120-75
వెండి 1 కి 11 గ్రా	224-00
వెండి 10 గ్రా	2-30

కలకత్తా బులియన్ మార్కెట్

కలకత్తా, ఏప్రిల్ 6—

వెండి రెడి	218-51
వెండి ఫార్వర్డ్	215-21
సవరన్	99-00

బొంబాయి బులియన్ మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 6—

బంగారం రెడీ	119-85
ఫార్వర్డ్	120-55
సవరన్	97-00
వెండి రెడీ	220-00
ఫార్వర్డ్	219-00

బొంబాయి మార్కెట్

బొంబాయి, ఏప్రిల్ 6—

అముదం	164-62
వేరుశనగ	228-00
అవిసెగింజలు	36-50
వత్తిగింజలు	103-50

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఏప్రిల్ 6—

బంగారం పాట్లా (10 గ్రాములు)	122-50
.. మూసా	122-37
సవరన్	101-50
వెండి 1 కి॥ గ్రా॥	220-00
.. 10 గ్రా॥	2-25

కొబ్బరికాయ ధరలు

విజయవాడ, ఏప్రిల్ 6—

కొత్తవి వెయ్యి	180-00
పండువి ..	210-00

అంబాజీపేట కురిడీకాయ ధరలు

అంబాజీపేట, ఏప్రిల్ 6—

గండేరా (1000 కి)	రు. 262-00
గండేరా చిన్నకాయ	రు 220-00
గటగటా ..	రు. 282-60

అమలాపురం కొబ్బరికాయ ధరలు

అమలాపురం, ఏప్రిల్ 6—

కొత్తవి వెయ్యి	156-00
పండువి ..	185-00

విజయవాడ బియ్యం ధరలు

(100 కి॥ గ్రాం)

అక్కుళ్ళ బియ్యం ..	62-00	57-00
సన్నాలు ..	70-00	62-00
ఎస్. కె కె. ..	70-00	62-00
పచ్చిబియ్యం నూకలు ..	42-00	45-00

వేరుశనగ ధరలు

వేరుశనగ పిండి (70 కి॥ గ్రా)	24-00
వేరుశనగ నూనె (10 కి॥ గ్రా)	19-25
వేరుశనగ పప్పు (80 కి॥గ్రా)	81-00

గోతాముల ధరలు

విజయవాడ, ఏప్రిల్ 6—

గోతాములు 100 కి: డి.డబ్ల్యు.	121-00
ఫార్వర్డ్ మార్చి	112-50
చారసంచులు 10 కి:	100 50

విజయవాడ ధాన్యం ధరలు

విజయవాడ, ఏప్రిల్ 6—

(76 కి: గ్రాం) పాతవి, కొత్తవి

ఎస్. కె. కె. ధాన్యం ..	30-00	
అక్కుళ్ళు	29-25	27-50
కిరిడి	33-00	
వంకసన్నాలు ..	30-00	

పసుపు ధర

విజయవాడ ఏప్రిల్ 6—

పాతది ఫుట్టి 1 కి ..	235-00	
కొత్తది	230-00	

ఇ. వీరయ్య అండ్ కంపెనీ (ఓవర్‌సీస్) ప్రైవేట్ లిమిటెడ్,

చిలకలూరిపేట, గుంటూరుజిల్లా

12 మార్చి 1962

నోటీసు

ఇ. వీరయ్య అండ్ కంపెనీ (ఓవర్‌సీస్) ప్రయివేట్ లిమిటెడ్‌కు చెందిన ఋణదాతల సమావేశం, ఈ క్రింది తీర్మానములను పరిశీలించి తగినవని లోపినలో సవరణలతోగాని, సవరణలు లేకుండాగాని ప్రత్యేక తీర్మానములుగా ఆమోదించుటకై 1962 ఏప్రిల్ 30 వ తేదీ సోమవారం సాయంకాలం 4 గంటలకు గుంటూరు జిల్లా చిలకలూరి పేటలోని కంపెనీ రిజిష్టర్డు కార్యాలయంలో జరుగగలదని ఇందుమూలముగా ప్రకటించడమైనది.

1. "మేనేజిమెంట్‌లో ప్రస్తుతంఖనను కంపెనీ అనుభవిస్తున్నందువల్లను, గడచిన సంవత్సరాలలో కంపెనీకి అధిక నష్టాలు వచ్చినందువల్లనూ, కంపెనీయొక్క ఋణదాతలయొక్క శ్రేయస్సుదృష్ట్యా కంపెనీని స్వచ్ఛందంగా మూసివేయాలని తీర్మానించబడినది."

2. 1958 సంవత్సరం ఒ. పి. నెంబరు 11 లో స్వచ్ఛందంగా మూసివేయాలని కోరుతూ దరఖాస్తు సమర్పించిన తేదీ నాటి నుంచి, కంపెనీ స్వచ్ఛందంగా మూసివేయవలసిందిగా నిర్ణయిస్తూ తీర్మానించబడమైనది."

3 "లిక్విడేటర్‌ను నియమించి, ఆయన చేసినదాన్ని నిర్ణయించుటకు".

(డైరెక్టర్ల బోర్డు ఉత్తర్వున)

(సం) ఇ. వీరయ్య,

మేనేజింగ్ డైరెక్టర్.

1956 కంపెనీల చట్టంలోని 173వ సెక్షన్ ననుసరించి వివరణ ప్రకటన.

శ్రీ కె. పి. లింగం ఇచ్చిన మూసివేత దరఖాస్తు ననుసరించి, కంపెనీ వ్యవహారాలు సక్రమంగా నిర్వహించ సాధ్యం కాన దువల్ల కంపెనీని స్వచ్ఛందంగా మూసివేసే తీర్మానం ప్రవేశపెట్టగలదని, కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్, గౌరవనీయమైన హైకోర్టులో 1958 ఒ. పి. నెం. 11లో 26-7-1961 వ తేదీన వేసిన పిటిషన్‌లో తెలిపారు. అందువల్ల, పై విషయాల కారణంగా ఈసమావేశం కోరడమైనది.

ప్రకటన

కాపుగంటి వెంకటరమణయ్య అండ్ బ్రదర్సు విజయనగరం,

Paddy & Rice Dealers. 1—4—62,

మా ఖాతాదారులకు

పై యడ్రసువారు నమస్కారములు. మీ అయ్యా. నేను ఇదివరకు కాపుగంటి వెంకటరమణయ్య అనే పేరుతో వ్యాపారం చేయుచున్నాను ప్రస్తుతం అనగా 1—4—62 తేదీ లగాయితూ మా అన్నదమ్ములము (Business Partition) చేసుకొని సదరు తేదీ లగాయితూ పై యడ్రసులో Firm గా వ్యాపారము చేయుచున్నాము గాన. తమరు ఇకమీదట మాతో పై యడ్రసు ప్రకారం వ్యాపారం నడిపించుకొనగలందులకు కోరుచున్నాము, తమకు తెలియగలందులకు వ్రాయడమైనది.

చిత్తగించవలెను.

(సం.) కాపుగంటి వెంకటరమణయ్య.

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ ప్రభుత్వ విద్యుశ్ఛక్తి శాఖ,

ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము.

ఈ క్రింద పురహరింపబడిన పనులకు సీలువేసిన టెండర్లు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము, సీలేరు, విశాఖపట్నం జిల్లా వారికి ది 20—4—62 తేదీ మధ్యాహ్నము 3 గంటల వరకు పంపవచ్చును. టెండరు గ్రూపులో వారిచిన ఒక దానికిగాని లేక అన్నిటికిగాని పంపవచ్చును. గ్రూపు నెంబర్లు స్పష్టముగా కవరుమీద మరియు టెండర్ల పేరుమీద కూడా తెలియపర్చవలెను.

వరుస నెం.	గ్రూపు	పనియొక్క వివరములు	ఎస్టిమేటు మొత్తం	ధరావతు సొమ్ము	టెండరు నెట్టు ఖరీదు
1.	'A'	"6b" పైపు బ్లాకులు 2 నెంబరు	రు. న.పై 26,300.00	రు. న పై 660.00	రు న పై 5.10
2.	'B'	డిటో 2 నెంబరు	26,300 00	660.00	5.10
3.	'C'	డిటో 2 నెంబరు	26,300 00	660 00	5.10

పై నూహరించిన పనులు సీలేరు ఆనకట్ట వద్ద జరుగును. సదరు ఆనకట్ట విశాఖపట్నం నర్సీపట్నం రోడ్ రైల్వే స్టేషను నుంచి సుమారు 100 మైళ్ళు గలదు.

టెండరు పెట్టువారు పై నుదహరించిన ధరావత్తు సొమ్ము "Revenue deposit to the credit of the Superintending, Sileru. H. E Scheme, Sileru." ఖాతాలో జమ కట్టవలెను. నిర్ణయింపబడిన టెండరుదారుడు టెండరు నెట్టుమీద 1% సొమ్ము నందు లోగడ ధరావత్తు సొమ్ము పోను, మిగిలిన సొమ్ము ఎగ్రిమెంటుకు హామీ కట్టవలెను.

ఏ టెండరుదారుడైనను G.O.M.S 3094 P.W.D. Dated 2-11-57 ననుసరించి చీఫ్ ఇంజనీరు, ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టువారి ఖాతాలో రు. 50,000/— డిపాజిట్ చేసినచో సదరు టెండరుదారుడు టెండరు ధరావత్తు క్రింద 1% మాత్రం కట్టిన చాలును. టెండరు నెట్టు ఖరీదు ప్రభుత్వ బ్యాంకులలోగాని, ప్రభుత్వ ట్రెజరీలలోగాని, సబ్ ట్రెజరీలలోగాని లేక ఈ ఆఫీసునందుగాని ఈ క్రింది ఖాతాలో జమకట్టవలెను.

P. W. III - Remitences receipts on account of Superintending Engineer, Sileru Hydro Electric Scheme, Sileru, Vizag Dt.

టెండరు నెట్టు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు, టెండరు నెట్టు ది 31-3-62 నుండి యీ ఆఫీసు నుండిగాని విశాఖపట్నం బ్రాంచి ఆఫీసు నుండిగాని చీఫ్ ఇంజనీరు, ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టు, హైదరాబాదు, హైదరాబాదు సంస్థానంగానిపొందవచ్చును.

ఏ యితర విషయములు తెలుసుకొనదలచినను యీ ఆఫీసు నుండి ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(సం) కు. రామబ్రహ్మం,

సూపరింటెండింగ్ ఇంజనీరు,

ఎగువ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము.

Telegrams: SEELENGER, CHINTAPALLI. VISAKHAPATNAM.

ప్రకటన

వరదా బంగార్రాజు & సన్స్, పార్వతీపురం. హోల్‌సేల్, రిటైల్ బట్టల వర్తకం

మా ఖాతాదారులకు

పై అడ్రసువారు నమస్కారములు.

నేను యిదివరకు, వరదా బంగార్రాజు అను పేరుతో వ్యాపారము చేయుచున్నాను. ప్రస్తుతం, అనగా తే 5-4-62 ది లగాయితూ, మా అబ్బాయిలతో, Business Partition చేసుకొని, సదరు తేదీ లగాయితూ, పై అడ్రసుతో Firm గా వ్యాపారము చేయుచున్నాము గాన, తమరు యిమీదట మాతో పై అడ్రసు ప్రకారం వ్యాపారం నడిపించగలందులకున్నూ, 5-4-62 తేదీ లోగా ఉండుచున్న జమ, ఖర్చు పై అడ్రసుకు బ్రాన్సుపరు చేయగలందులకు కోరుచున్నాము. తమకు తెలియగలందులకు వ్రాయడమైనది.

చిత్తగించవలెను,

వరదా బంగార్రాజు వ్రాలు